# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 గురువారం 06 మార్చి 2025

DIGITAL EDITION



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ హవా



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణజరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ హవా కొనసాగింది. రాష్ట్రంలో నిర్వహించిన కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఘన విజయం సాధించారు.మూడు రోజులపాటు నిర్విరామంగా జరిగిన ఓట్ల లెక్కింపులో రెండో ప్రాధాన్యత ఓట్ల ఆధారంగా అంజిరెడ్డి గెలుపొందారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి రెండో స్థానంలో నిలిచారు. బీజేపీ అభ్యర్థి గెలుపు ఖాయం కావడంతో నరేందర్ రెడ్డి ఓట్ల లెక్కింపు కేంద్రం నుంచి బయటకు వెళ్లిపోయారు. ఇక, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మూడో స్థానంలో నిలిచారు.

## కేసీఆర్‌ను కలిసినఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి?





ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. నల్గొండ - వరంగల్ - ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా గెలుపొందిన పి ఆర్ టి యుఅభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డికేసీఆర్‌ను కలిసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.బుధవారం ఎర్రవల్లి నివాసంలో కేసీఆర్‌ను కలిసినట్లు సమాచారం. ఎన్నికలు జరిగిన తీరు, తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురు చర్చించుకున్నట్లు తెలుస్తోంది.



## 75 ఏళ్ల ముఖ్యమంత్రికావాలా..?

ప్రజా గొంతుక డెస్క్ బీహార్ లో ఈ ఏడాది ఆఖరులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ అధికార ఎన్డీఏ నేతలకు, ప్రతిపక్ష ఆర్జేడీ నేతలకు మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.బీహార్ రాజధాని పట్నాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆర్జేడీ అగ్ర నేత తేజస్వి యాదవ్ సీఎం నితీశ్ కుమార్‌పై విమర్శలు గుప్పించారు. నితీశ్ కుమార్‌ది అసమర్థ ప్రభుత్వమని ఇప్పుడు మనకు అసమర్థ ప్రభుత్వం అక్కర్లేదని అన్నారు. సాధారణంగా పదవీ విరమణ వయస్సు 60 ఏళ్లని, మీరు ఇంకా 75 ఏళ్ల ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారా..? అని ప్రజలను ప్రశ్నించారు.ఇప్పుడు బీహార్ రాష్ట్రాన్ని కొత్త వాహనంతో ముందుకు తీసుకెళ్లే సమయం ఆసన్నమైందని, ఈ చెత్తబండితో కాదని వ్యాఖ్యానించడం ద్వారా తేజస్వి యాదవ్ నితీశ్ సర్కారును చెత్తబండితో పోల్చారు


## కేదార్‌నాథ్ రోప్‌వేకు కేంద్రం ఆమోదం

ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర ప్రభుత్వం కేదార్ నాథ్ వేళ్లే భక్తులకు శుభవార్త తెలిపింది. సోన్ ప్రయాగ్-కేదార్ నాథ్, హేమకుండ్ సాహిబ్ రోప్ వే ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో ఈ రెండు ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ మేరకు కేబినెట్ భేటీ వివరాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణమ్ మీడియాకు వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం కేదార్‌నాథ్, హేమకుండ్ సాహిబ్ అనే రెండు రోప్‌వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిందని ఆయన చెప్పారు.



## చంద్రబాబును ఎదిరించే దమ్ము రేవంత్ కు లేదు..

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ చేతగానితనం, నిర్లక్ష్యం వల్ల కేంద్రంలో ఉన్న బీజేపీ పక్షపాత ధోరణి వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతున్నది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు.రేవంత్ రెడ్డికి కేంద్రాన్ని ఎదిరించే దైర్యం లేదు, చంద్రబాబును ప్రశ్నించే దమ్ము లేదు అని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సిద్దిపేటలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.తెలంగాణ నీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ ప్రాజెక్టులు కడితే.. రేవంత్ అసమర్ధత, చంద్రబాబు కుట్రలతో కేంద్రంలోని బీజేపీ ఆ ప్రాజెక్టుల డీపీఆర్‌లను వెనక్కి పంపింది. నిన్న చంద్రబాబు "కాళేశ్వరం మంచిది.. నేను కాళేశ్వరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేయలేదు" అని అన్నారు. అయితే, 2018 జూన్ 13న చంద్రబాబు కేంద్రానికి రాసిన లేఖలో "కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడం పట్ల తీవ్రమైన విచారం వ్యక్తం చేస్తున్నాం" అని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు "కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకోలేదని" అంటున్నారు అని హరీశ్‌రావు తెలిపారు.





## జగన్ అహంకారి..

ప్రజా గొంతుక డెస్క్ అహంకారానికి షర్టు, ప్యాంటు వేస్తే జగన్‌లా ఉంటుందని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు.జగన్‌కు ప్రతిపక్ష హొదా ఇవ్వకూడదని ప్రజలు నిర్ణయించారన్నారు. ఆ విషయం జగన్‌కు ఎందుకు అర్థం కావడం లేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజలకు జగన్ దూరంగానే ఉన్నారని తెలిపారు. పరదాల ప్రభుత్వం పోయాక రాష్ట్రంలో పరదాల అమ్మకాలు తగ్గాయని సెటైర్ వేశారు.11 సీట్లు ఎందుకు వచ్చాయో ఆత్మపరిశీలన చేసుకుంటే మంచిదని హితవు పలికారు. పవన్‌కల్యాణ్‌కు వచ్చిన మెజారిటీ ఎంత, జగన్‌కు వచ్చిన మెజారిటీ ఎంత? అని ప్రశ్నించారు. జగన్తల్లి, చెల్లి కూడా అతనిని నమ్మడం లేదన్నారు.

## డీలిమిటేషన్ పై తమిళనాడు అఖిలపక్ష సమావేశం

ప్రజా గొంతుక డెస్క్ డీలిమిటేషన్ అంశం పై అఖిలపక్ష సమావేశం కీలక తీర్మాణాలను ఆమోదించింది. సీఎం స్టాలిన్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తీర్మాణం చేపట్టారు.1971 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలని.. రాబోయే 30 ఏళ్ల పాటు అదే అమలులో ఉండాలని స్టాలిన్ స్పష్టం చేశారు. అఖిలపక్ష సమావేశంలో ప్రస్తుతం లోక్ సభలో ఉన్న 543 సీట్లనే కొనసాగించాలని తీర్మాణించారు. దక్షిణాది రాష్ట్రాలు డీలిమిటేషన్ వల్ల నష్టపోకుండా ఉండాలని.. ఇతర దక్షిణాది రాష్ట్రాలతో కలిసి కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని నిర్ణయించారు.



## మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం(30/2019

ప్రజా గొంతుక మార్చి 5 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం) మార్కండేయ పద్మశాలి సంఘం (642/2006) నందిపాడు11 వార్డులో మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు రావిరాల ప్రకాష్ ఆధ్వర్యంలో17వ అఖిలభారత పద్మశాలి మహాసభ మరియు ఎనిమిదవ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలకు 09/03/2025 ఆదివారం ఉదయం 10 గంటలకు ఎగ్జిబిషన్ గ్రౌండ్ నాంపల్లి హైదరాబాద్లో జరిగే మహాసభలు విజయవంతం చేయడానికి వేలాదిగా పద్మశాలి కుల బాంధవులు తరలి రావడానికి సమిష్టిగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు తిరందాసు వేణుగోపాలరావు మరియు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి పిల్లలమర్రి రవి పున్నసతీష్, పు న్న దయాకర్, నక్క సత్యం, పున్న శ్రీనివాస్, పున్న నాగేశ్వరరావు పులిపాటి విజయ్ దేవులపల్లి నాగభూషణం సంధ్యపు నగేష్ చెరుపల్లి అశోక్, మరియు చిలుకూరి నరేష్ పాల్గొనడం జరిగింది.

## లబ్ధిదారులందరికీ ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి

సీపీఎం జిల్లా కార్యదర్శిు తుమ్మల వీరారెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జునసాగర్ నియోజక వర్గం: మార్చి:05



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలంలోని ముకుందాపురం గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ప్రజా పోరులో భాగంగా ముకుందాపురం గ్రామంలో గతంలో ప్రభుత్వం పంచిన ఇళ్ల స్థలాలను పరిశీలించి లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. సర్వే నెంబర్ 840లో సుమారు 37 మందికి 75 గజాల చొప్పున 2023 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే హడావుడిగా ఇళ్ల స్థలాల కోసం లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసి లేఅవుట్ చేయకుండా, హద్దులను లబ్ధిదారులకు చూపించకుండా, హద్దురాళ్లను పెట్టి లబ్ధిదారులకు ప్లాట్లను అప్పగించకుండా కేవలం పట్టా కాగితాలు పంచి చేతులు దులుపుకున్నారని ఆయన తెలిపారు. ఇండ్లు లేక,ఇండ్ల స్థలాలు లేక పేదలు గుడిసెలలో,కిరాయి ఇళ్లలో, ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. పేదల ఇండ్ల స్థలాల కోసం కేటాయించిన ఇదే స్థలంలో గత ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే ఒకపక్క లబ్ధిదారులకు ఇండస్థల కోసం పట్టాలిచ్చారు, మరోపక్క మైనార్టీ సోదరులు స్మశాన వాటిక కోసం గాతులు కొట్టారని, పేదల ఇండ్ల స్థలాల కోసం కేటాయించిన స్థలాన్ని పేదలకు ఇవ్వాలని కోరారు, ఎన్నికల కోసం ఓట్ల కోసం ప్రజలను మోసం చేసి నేడు పట్టించుకోవడంలేదని వెంటనే పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులందరికీ లేఅవుట్లు చేసే ప్లాట్లు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సమస్య అనేక గ్రామాలలో ఈ విధంగానే గతంలో జరిగిందని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తామని ప్రజా సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులో అండగా ఉంటామని ఆయన తెలిపారు. మండలంలో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యలన్నింటినీ పరిశీలించి లబ్ధిదారులకు పట్టాలు ఇండస్థలాలు పంపిణీ చేయడంలో స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని పంపిణీ చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి, మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, నల్లబోతు సోమయ్య, మలికంటి చంద్రశేఖర్, ఫాలోజు సుదర్శన్, కుంచెం శేఖర్, రామరాజు యశోద, ఇళ్ల స్థలాల లబ్ధిదారులు ఉడుగుల సత్యవతి, షేక్ వలి, రంజాన్, వంగాల కృష్ణవేణి, రామ్ శోభారాణి, అలివేలు, రేణుక, కోటయ్య, మోబినా, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాపన్నపేటలో ఐసీటీసీ పరీక్షలు

ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చ్ 5)

బుధవారం రోజు స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాపన్నపేట గ్రామంలోఐ సి టి సి మరియు, షుగర్ బిపి, బ్లడ్ టెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఐ సి టి సి కౌన్సిలర్ గోపి ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎం డి నయీమ్,ఓ ఆర్ డబ్ల్యు ఎస్ పుష్పలత సులోచన, కృష్ణవేణి, నవనీత, మరియు స్రవంతి పాల్గొన్నారు.

## ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



అంధత్వ నివారణ కొరకు ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ కు,పీవో కు కృతజ్ఞతలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,మారుతి నర్సింగ్ కాలేజ్,లయన్స్ క్లబ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎస్ఆర్ఎ,వాసవి అసోసియేషన్ యుఎస్ఎ. వారి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరములో నేడు 5వ బ్యాచ్గా 210 మందికి ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం చేపట్టినారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శ్రీజితేష్ వి. పాటిల్ వారి అనుమతితో, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ భద్రాచలం బి.రాహుల్ సహకారంతో ఈ కార్యక్రమమును నిర్వహించి విజయవంతంగా పూర్తి చేశామని వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిలాల్లోని కూనవరం,చింతూరు,విఆరురం, ఎటపాక, ఇల్లందు, కరకగూడెం, గుండాల,పినపాక,బూర్గంపహాడ్, అశ్వాపురం,భద్రాచలం,దుమ్ముగూడెం, చర్ల,వెంకటాపురం మండలాలకు చెందిన పేద ప్రజలు,వృద్ధులు పాల్గొని కంటి ఆపరేషన్లు చేయించుకుని కంటి చూపు పొందినారని,ఇదంతా జిల్లా కలెక్టర్ సహకారంతోనే జరిగిందని డా.ఎస్.ఎల్.కాంతారావు తెలిపినారు.గత నవంబర్ 06, 2024 నుండి నేటి వరకు 100 రోజుల కార్యక్రమంలో మొత్తం 1920 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 1076 మందిని కేటరాక్ట్ (కంటి ఆపరేషన్)ల కొరకు ఎంపిక చేసి ప్రఖ్యాతి చెందిన 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్లో ఆపరేషన్లు నిర్వహించేందుకు తరలించి, 26 బ్యాచ్లుగా దశల వారీగా కంటి. ఆపరేషన్లు నిర్వహించడం జరిగిందన్నారు.నేటి వరకు 1400 మందిని కళ్ళజోళ్ల పంపిణీకి ఎంపిక చేయగా, నేటి వరకు 1200 మందికి కంటి. అద్దాలు ఉచితంగా అందజేశామని తెలిపినారు. నేడు 200 మందికి త్వరలోనే కళ్ళ అద్దాలు అందజేస్తామన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పుట్టుకతో వచ్చే రక్తహీనత, సికిల్సెల్ ఎనిమియా,తలసేమియా వ్యాధి ఎక్కువగా ఉందని, వాటిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు, వై. సూర్యనారాయణ,తిప్పన సిద్ధులు, చారుగుళ్ల శ్రీనివాస్,వి.కామేశ్వరరావు, గోళ్ళ భూపతిరావు,సిహెచ్ రామలింగేశ్వరరావు,పల్లంటి దేశప్ప,డా. స్వామి,జి.సంజీవరావు,మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన కార్యదర్శి శ్రీనివాస్ రావు,

మార్చి 5, ప్రజా గొంతుక న్యూస్

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో బుధవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులు కొలతల ప్రకారం పని చేయాలి పూర్తిస్థాయిలో డబ్బులు వస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ విష్ణు , ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజ్ ను కలిసిన. మాజీ సర్పంచ్. గీరెడ్డి. మహేందర్ రెడ్డి



ప్రజాగొంతుక. రామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్

కామారెడ్డి జిల్లా. రామారెడ్డి. మండలం. పోసానిపేట గ్రామ మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎఐసిసి జనరల్ సెక్రెటరీ మీనాక్షి నటాజన్ ని మర్యాదపూర్వ కలవడం జరిగింది గత నలభై సంవత్సరాల నుండి పార్టీకి సేవ చేస్తున్నామని విజ్ఞప్తి పత్రం ఇవ్వడం జరిగింది సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా న్యాయం చేస్తానని చెప్పడం జరిగింది గీరెడ్డి మహేందర్ రెడ్డి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోసానిపేట గ్రామం మాజీ సర్పంచ్ నటరాజ్ ను కలవడం జరిగింది

## తెలంగాణ టీ ప్రైడ్. టీ పాస్ పెట్టుబడి రాయితీ లను సద్వినియోగం చేసుకోవాలి లబ్ధిదారులు . జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్.

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్

తెలంగాణ టీ ప్రైడ్, టీ పాస్ పెట్టుబడి రాయితీలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా పెట్టుబడుల ఉన్నతీకరణ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో ఇప్పటి వరకు టీజి ఐ – పాస్ క్రింద 1370 దరఖాస్తులు రాగా, పరిశీలించి 1327 దరఖాస్తులను ఆయా శాఖల ద్వారా పరిశీలించగా 1128 దరఖాస్తులు పరిశీలించి ఆమోదం తెలిపినట్లు కలెక్టర్ తెలిపారు. టీ ప్రైడ్ పథకం క్రింద 12 మంది ఎస్సీ లబ్ధిదారులకు 34,68,551 రూ. లు, నలుగురు ఎస్టీ లకు రు. 11,59,319 లు పెట్టుబడి రాయితీ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి.లాలు నాయక్, ఎల్ డి ఏం రవికాంత్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రావణ్ కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



## .చంద్రప్ప పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన

ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ జోగులాంబ గద్వాల జిల్లా :



గద్వాల జిల్లా కె.టి దొడ్డి మండలం పరిధిలోని పాగుంట గ్రామానికి చెందిన చంద్రప్ప అలియాస్ చంద్రశేఖర్ రెడ్డి గుండెపోటు తో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి వారి స్వగృహం చేరుకునిఆయనపార్థివదేహానికిపూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే తనయుడు వెంట మన్నాపురం మాజీ సర్పంచ్ మహబూబ్, నవీన్ కుమార్ రెడ్డి, ఎంఆర్ఎఫ్ వెంకటేష్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన..

జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు,
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ జోగులాంబ గద్వాల జిల్లా :



గద్వాల జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా పరీక్షా కేంద్రాలుగా ఉన్న జిల్లా కేంద్రంలోని జ్ఞాన ప్రభ, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాలలను జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావుసందర్శించారు.అందులో భాగంగానే ఆయా కేంద్రాలలో పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరీక్షా కేంద్రాల నిర్వాహకులు ఎస్పి వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద విధులలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి భద్రత ఏర్పాట్లు, పరీక్షా అనంతరం ఎస్కార్ట్ విషయంలోతీసుకోవాల్సిన జాగ్రత్తల పై పలు సూచనలు చేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటిఆవాంచనీయసంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పి తెలిపారు.ఈ సందర్శన లో డి .ఎస్పి శ్రీ వై మోగిలయ్య , సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు,గద్వాల్ సిఐ టి.శ్రీను, గద్వాల్ టౌన్ ఎస్సై కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ గవర్నర్ చిన్నమనేని విద్యాసాగర్ రావు చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందచేత

ప్రజాగొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండలంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్టు భవనంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో... జిఎంఆర్ వరలక్ష్మి పౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ కోర్సులు అయిన హోమ్ ఎయిడ్ హెల్త్ నర్సింగ్,ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్,టైలరింగ్,బ్యూటిషన్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతి,యువకులకు మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి మండలంలో యువత కోసం నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని,కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీకి సంబంధించిన సంస్థలు ముందుకు వచ్చి ఎంతోమంది పేద యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యతను పెంచి,ఉద్యోగ అవకాశాలు అందించాలని, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని అన్నారు.మండలంలోని గిరిజన గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ,యువకులు నైపుణ్య కేంద్రాలు కల్పించే శిక్షణను అందిపుచ్చుకొని అభివృద్ధిని సాధించాలని భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలను ఈ శిక్షణ కేంద్రానికి కల్పిస్తామని సూచించారు.ఈ కార్యక్రమంలో.. జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ప్రోగ్రాం అధికారి మొయ్య మహేష్,ప్రతిమ ఫౌండేషన్ మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్,ఫౌండేషన్ మేనేజర్ వంగ గీతారెడ్డి, చిన్న జీయర్ ట్రస్ట్ ఇన్చార్జి ఏఎం రాజు రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు రాజారెడ్డి,రఘుపతి,శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తో శంకుస్థాపన కార్యక్రమంలో కార్పొరేటర్ శేషగిరి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లోని సుభాష్ చంద్రబోస్ నగర్,కైసర్ నగర్ సిసి రోడ్లను శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు కేపీ వివేకానంద,స్థానిక బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి. ఈ కార్యక్రమంలో అంజన్ గౌడ్, కస్తూరి బాలరాజు,కమలాకర్, విజయరామ్ రెడ్డి, పరుష శ్రీనివాస్ యాదవ్, నవాబ్ భాయ్,సాయిబాబా, పత్తి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, జగదీష్ గుప్తా,రాజు యాదవ్,నరేష్ గౌడ్, బాలకృష్ణ,నరసింహ, మసూద్, నయీమ్, అజయ్ గుప్తా, దుల్లప్ప, కరుణాకర్,చెట్ల వెంకటేష్,సమ్మయ్య, షాకీర్,చందు,నారాయణ చౌదరి, ఉపేందర్,అసీఫ్,రంగారావు,శివ నాయక్, సుజాత, మామి,ఫర్జానా బేగం, షమీమాప,చంద్ర శేఖర్ గౌడ్,మహేష్, మూసాఖాన్,ఇమ్రాన్,మోసిన్,బుచ్చి రెడ్డి,పృధ్వి,ప్రసాద్,శేఖర్, ఫేయాజ్, భాయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మొదటిరోజు ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు జిల్లాకలెక్టర్.


కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా , మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం నుండి ప్రారంభమయిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 38 సెంటర్ లలో మొదటి రోజు మొదటి సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా జరిగాయి. బుధవారం జరిగిన పరీక్షలో 9230 మంది విద్యార్థులకు గాను 8863 మంది విద్యార్థులు హాజరయ్యారని, 347 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఇందులో జనరల్ గ్రూప్ లో 7786 మందికి గాను 7555 మంది హాజరుంకాగా, 231 మంది గైర్ హాజరు అయ్యారని తెలిపారు. వొకేషనల్ గ్రూప్ లో 1444 మంది విద్యార్థులకు గాను 1308 మంది హాజరు కాగా, 116 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలకు పంపించే సమయంలో ప్రతీ విద్యార్థిని తప్పనిసరిగా పరిశీలించి పంపించాలని తెలిపారు. గడియారాలు, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ కూడా అనుమతించ కూడదని తెలిపారు. అనధికార వ్యక్తులను లోనికి పంపించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి షేక్ సలాం, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రము లో మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద భద్రాచలం నియోజకవర్గ మాజీ ఇన్చార్జి మానె రామకృష్ణ చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో మిర్చి ధర క్వింటాకు 30 వేలు వరి ధాన్యానికి కింటాకు బోనస్ 500 ఇవ్వాలని తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చర్ల మండలం లోని రైతులు నష్టాల ఊబిలో కూరుకు పోతున్న మిర్చి రైతులకు కనీస మద్దతు ధర రూ.30 వేలు వరి ధాన్యానికి కింటాకు 500 బోనస్ ప్రకటించి ఆదుకోవాలని బుధవారం చర్ల బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మిర్చి రైతులు వరి రైతుల సమస్యలపై తహశీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాసరావుకి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్చార్జి మానె రామకృష్ణ.చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ మండలంలో మిర్చి వ్యవసాయం ద్వారా అనేక మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారని,మిర్చి ధర ఒక్కసారిగా తగ్గిపోవడం,సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం తో మిర్చి రైతులు అప్పుల పాలై దిక్కుతోచని స్థితిలో ఉన్నారని,ప్రభుత్వం తక్షణమే స్పందించి మిర్చి ధర క్వింటా కు 30 వేలు మద్దతు ధర ప్రకటించి వరి ధాన్యానికి కింటాకు 500 బోనస్ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం పార్టీ మండల కో కన్వీనర్ అయినవోలు పవన్ మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు.పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ నాతాని రాము పంజా రాజు.కాకి అనిల్.కోరం నాగేంద్ర.తడికల బుల్లేబ్బాయి.కారం కన్నారావు.ఎస్సీ సెల్ అధ్యక్షులు కోంభతిని రాంబాబు.బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు.ఎస్టీ సెల్ అధ్యక్షులు తుర్రం రవికుమార్. మహిళా అధ్యక్షురాలు త్రివేణి మహిళా ఉపాధ్యక్షురాలు కుప్పల సౌజన్య.వీర జయమ్మ.తోటమల్ల సుజాత. వేములవాడ కృష్ణార్జునరావు.కుంజ చంటి కుప్పాల నిరంజన్.దుబ్బ సమ్మయ్య.కొంగోరి సోమరాజు.తడికల చంద్రశేఖర్.సిద్ధి సంతోష్.సిద్దికిరణ్.గాదంశెట్టి కిషోర్.సృజన్.కుక్కడపు సాయి.రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులు పోస్ట్ కార్డు ఉద్యమం లో భాగంగా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డులు రాసిపంపిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుు–జానకి రెడ్డి
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్:నాగార్జున సాగర్ నియోజక వర్గం : మార్చి:05




తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ లోని ఉద్యమకారులు పోస్ట్ కార్డు ఉద్యమం లో భాగంగా రాష్ట్ర మహిళా నాయకురాలు జానకి రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డులు రాసి పంపడం జరిగింది. ఈ సందర్భంగా జానకి రెడ్డి మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని 25 వేల రూపాయలు పెన్షన్ హెల్త్ కార్డును ఉద్యమకారుల గుర్తింపు కార్డును ఉచిత బస్పాస్ ను వెంటనే అమలు చేయాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ హీరే కార్ రమేష్ జి సభావత్ చంద్రమౌళి నాయక్ సల్లోజు షేకరాచారి పందిర్ల సత్యనారాయణ స్వామి లక్ష్మణ్ నాయక్ గుజ్జుల కొండలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ సదస్సులో ప్రసంగించనున్న పంబాల పర్వతాలు

ప్రజా గొంతుక మార్చి 5 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



భారత సాంస్కృతిక మంత్రిత్వశాఖ వారు ఈ నెల 12, 13, 14, తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కుప్పం ద్రవిడియన్ విశ్వవిద్యాలయంలో "దక్షిణ భారతదేశంలోని జానపద మరియు గిరిజన సంఘాల సాంప్రదాయ వ్రాతప్రతులు" అనే అంశంపై నిర్వహించబోయే జాతీయ సదస్సులో హైద్రాబాద్ విశ్వవిద్యాలయం నుంచి పంబాల పర్వతాలు ఈ సదస్సులో పాల్గొని "గిరిజన తాళపత్ర గ్రంథాలను సంరక్షించడం – సాంస్కృతిక, చారిత్రక మనుగడ, ఆవశ్యకత" అనే అంశంపై ఆయన ప్రసంగిస్తారు. దక్షిణ భారతంలో జాతీయ భాషను తప్పని సరి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్న ప్రస్తుత తరుణంలో జరుగుతున్న ఈ సదస్సులో పర్వతాలు ప్రసంగించబోయే ఈ అంశం దక్షిణ భారత జానపద తెగల నుండి నేటి తరానికి అందుతున్న చరిత్ర సంస్కృతి ప్రాముఖ్య వాటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత గురించి చర్చించడం విశిష్టతను సంతరించుకోబోతుంది. ఈ సందర్భంగా హైద్రాబాద్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.జే.రావు, తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్య. పిల్లలమర్రి రాములు, పరిశోధన పర్యవేక్షకులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పర్వతాలు ను అభినందించారు.

# ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన- పేర్ల బాలు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి:05



ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగంలో పేర్ల బాలు కు పీహెచ్డీ డాక్టరేట్ ప్రకటించినట్లు కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రకటించారు, ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి మరియు ఐసిఎస్ఎస్ఆర్-ఎస్ ఆర్ సి డైరెక్టర్ ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో, ప్రొఫెసర్ కె.అంజిరెడ్డి సూచనలతో ఫైనాన్స్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్ తెలంగాణ స్టేట్ "ఏ కేస్ స్టడీ ఆఫ్ రియంబర్స్ మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజు ఆఫ్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ "అనే అంశంపై చేసిన పరిశోధనకు పిహెచ్డి డాక్టరేట్ అందుకున్నారు నల్గొండ జిల్లా అనుముల మండలం కుపాస్ పల్లి గ్రామం నుండి డాక్టర్ రేట్ పొందిన మొట్ట మొదటి విద్యార్థి అయినందుకు వారి కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు,సన్నిహితులు హర్షం వ్యక్తం చేశారు వారి యొక్క పరిశోధన సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణం నిలిపివేయాలీ

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)





మెదక్ పట్టణ కేంద్రంలోని సుభాష్ నగర్ కాలనీ వార్డ్ నెంబర్ 17 నందు విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం నిలిపివేయాలని కాలనీవాసులుబుధవారం అడిషనల్ కలెక్టర్ %వీ% నగేష్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా సుమారు 100 కుటుంబాలు ఇక్కడ నివాసం ఉంటున్నామని ఈ సబ్ స్టేషన్ వలన సుభాష్ నగర్ కాలనీ వాసులకు ప్రమాదం ఉందని , ఈ సబ్ స్టేషన్ మరొక స్థలంలో మార్చి నిర్మాణం చేపట్టాలని ,ఈ స్థలంలో స్కూల్ గాని రెసిడెన్షియల్ స్కూల్ గాని నిర్మించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జి పోచయ్య , కే మహిపాల్ , ఆర్ గోపాల్ , జి గణేష్ , ముస్తఫా , ఫెరోస్ ఇతరులు పాల్గొన్నారు.

# .మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/జోగులాంబ గద్వాల జిల్లా:



గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మండలం పరిధిలోని సిందనూరు గ్రామంలో కులూరు దాసరి నరసింహులు స్వర్గస్తులైన%శీ%దున వారి కుటుంబ సభ్యులకు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తమూలగుండం శివరామకృష్ణ స్వామి15000 రూపాయలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. గ్రామంలో, పరిసర ప్రాంతాల గ్రామాలలో సహాయ సహకారాలు అందిస్తూ నేనున్నానంటూ మూలగుండం శివరామకృష్ణ స్వామి అందరిమన్ననలనుపొందుతూ..ప్రతినిత్యం సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ, తనదైన శైలిలో నేటి యువతకు ఆదర్శంగా, ముందుకెళ్తున్న సిందనూరు శివ రామకృష్ణ స్వామి.

# అవకాశాలు రాక ఇతర రంగాల్లో సెటిల్ అవుతున్న హీరోయిన్లు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





సినిమా ఇండస్ట్రీలో అవకాశాకు సంబంధించి హీరోలు, హీరోయిన్లకు చాలా వ్యత్యాసముంటుంది. హీరోలకు వరుసగా రెండు, మూడు ఫ్లాపులు వచ్చినా తర్వాతి సినిమా అవకాశాలు వస్తాయి. కానీ హీరోయిన్లకు అలాంటి హీరోయిన్ పరిస్థితి ఉండదు. ఒక్క ఫ్లాఫ్ వచ్చినా తర్వాతి సినిమాల్లో అవకాశం రావడం కష్టమే.అందుకే చాలా మంది హీరోయిన్లు త్వరగా ఫేడవుట్ అయిపోతుంటారు.ఈ టాలీవుడ్ ముద్దుగుమ్మ కూడా సరిగ్గా ఇదే కోవకు చెందుతుంది.కెరీర్ ప్రారంభంలో వరుసగా సినిమాలు చేసిందీ అందాల తార. సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది.కానీ సక్సెస్ మాత్రం రాలేదు.చివరకు సీరియల్స్ లోనూ ట్రై చేసింది.వేరే రంగంలో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది.కట్ చేస్తే.ఈ అందాల తార ఇప్పుడు గూగుల్ ఇండియాలో పనిచేస్తోంది. అది కూడా హెడ్ ఆఫ్ ఇండస్ట్రీ రోల్‌లో. ఆమె పేరు మయూరి కాంగో.పేరు చెచితే గుర్తు పట్టకపోవచ్చు.కానీ మహేష్ నటించిన వంశీ సినిమా చెబితే చాలా మంది గుర్తు పడతారు.ఇందులో ఆమె మహేష్ స్నేహితురాలిగా,ఓ మోడల్ పాత్రలో కనిపిస్తుంది.మహేష్‌తో సినిమా చేసినా నో క్రేజ్.. కట్ చేస్తే .. గూగుల్ కంపెనీ మేనేజర్‌గా టాలీవుడ్ హీరోయినసినిమా ఇండస్ట్రీలో ఎక్కువ కాలం పాటు కెరీర్ కొనసాగించాలంటే అందం, అభినయంతో పాటు కూసింత అదృష్టం కూడా తోడుగా ఉండాలంటారు. అందుకే చాలామంది ఎన్నో కష్టాలకోర్చి ఇండస్ట్రీలోకి వచ్చినా పూర్తి స్థాయిలో సక్సస్ కాలేకపోతున్నారు. ఈ టాలీవుడ్ హీరోయిన్ కూడా సరిగ్గా ఈ కోవకే చెందుతుంది.మహేష్‌తో సినిమా చేసినా నో క్రేజ్.కట్ చేస్తే గూగుల్ కంపెనీ మేనేజర్‌గా టాలీవుడ్ హీరోయినసినిమా ఇండస్ట్రీలో అవకాశాకు సంబంధించి హీరోలు, హీరోయిన్లకు చాలా వ్యత్యాసముంటుంది. హీరోలకు వరుసగా రెండు, మూడు ఫ్లాపులు వచ్చినా తర్వాతి సినిమా అవకాశాలు వస్తాయి. కానీ హీరోయిన్లకు అలాంటి పరిస్థితి ఉండదు. ఒక్క ఫ్లాఫ్ వచ్చినా తర్వాతి సినిమాల్లో అవకాశం రావడం కష్టమే. అందుకే చాలా మంది హీరోయిన్లు త్వరగా ఫేడవుట్ అయిపోతుంటారు. ఈ టాలీవుడ్ ముద్దుగుమ్మ కూడా సరిగ్గా ఇదే కోవకు చెందుతుంది. కెరీర్ ప్రారంభంలో వరుసగా సినిమాలు చేసిందీ అందాల తార. సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. కానీ సక్సెస్ మాత్రం రాలేదు. చివరకు సీరియల్స్ లోనూ ట్రై చేసింది. వేరే రంగంలో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది.. కట్ చేస్తే.. ఈ అందాల తార ఇప్పుడు గూగుల్ ఇండియాలో పనిచేస్తోంది. అది కూడా హెడ్ ఆఫ్ ఇండస్ట్రీ రోల్‌లో. ఆమె పేరు మయూరి కాంగో.. పేరు చెచితే గుర్తు పట్టకపోవచ్చు.. కానీ మహేష్ నటించిన వంశీ సినిమా చెబితే చాలా మంది గుర్తు పడతారు. ఇందులో ఆమె మహేష్ స్నేహితురాలిగా, ఓ మోడల్ పాత్రలో కనిపిస్తుంది.మయూరి బాలీవుడ్ లో తన సినిమా కెరీర్ ను ప్రారంభించింది. 1995లో నసీమ్ అనే హిందీ సినిమాలో మొదటిసారిగా కనిపించిందీ అందాల తార. ఆ తర్వాత పాపా కెహెతే హై, బేటాబీ, హోగీ ప్యార్ కీ జీత్, మేరే అప్నే, బాదల్, పాపా ది గ్రేట్, జంగ్, శికారీ తదితర సినిమాల్లో నటించింది. కెరీర్ స్టార్టింగ్ లో మయూరి నటించిన సినిమాలు బాగానే ఆడాయి. అయితే ఆ తర్వాత వరుసగా ఫ్లాపులు పలకరించాయి. మహేష్ బాబుతో సినిమా చేసినా విజయం దరిచేరలేదు. చివరికి సీరియల్స్ చేసినా నిరాశే ఎదురైంది. దీంతో సినీ ఇండస్ట్రీకి గుడ్‌బై చెప్పింది మయూరి.ఇదే క్రమంలో 2003లో ఎన్ఆర్ఐ ఆదిత్య ధిల్లాన్‌ను మ్యారేజ్ చేసుకుంది మయూరి. ఆ తర్వాత న్యూయార్క్ వెళ్లి అక్కడే సెటిలైపోయింది. అక్కడి ప్రముఖ కాలేజ్ బరూచ్ కాలేజ్ జిక్లిన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎంబీఏ పూర్తి చేసింది. ఆ తర్వాత తన ప్రతిభతో ప్రముఖ గ్లోబల్ మీడియా ఏజెన్సీ పెర్ఫామిక్స్ అనే కంపెనీలో ఎండీ హోదాలో పనిచేసింది. ప్రస్తుతం మయూరి కాంగో గూగుల్ ఇండియాలో పనిచేస్తోంది. హెడ్ ఆఫ్ ఇండస్ట్రీ రోల్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తోంది. గూగుల్ డిజిటల్ స్ట్రాటజీస్, ఇన్నోవేషన్స్ విభాగాన్ని పర్యవేక్షిస్తోన్న మయూరి కార్పొరేట్ రంగంలో తనదైన మార్క్ చూపిస్తోంది.

# .పారిశుద్ధ కార్మికులకు ప్రతి నెల 5వ తేదీ లోగాజీతాలుఇవ్వండి.

గద్వాల జిల్లా డిపిఓ కి వినతి పత్రం పారిశుద్ధ కార్మికులు,ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్, సిపిఐ, ఎంఎల్, న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకుడు హరీష్, ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ జోగులాంబ గద్వాల జిల్లా :





గద్వాల్ జిల్లాలో ఉండే గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు, రెండు నుండి ఐదు నెలలు పెండింగ్ లో ఉన్నాయి అలాగేరాష్ట్ర ప్రభుత్వమే నియమించిన పి, ఆర్, సి, 30 శాతం నివేదిక ప్రకారం కనీస వేతనం 19000 రు..ఇవ్వాలిఅని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం ప్రతినెల 5వ తారీఖు లోపు జీతాలు చెల్లించాలని వారు కోరారు. గ్రామంలో పరిశుద్ధ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి డిపిఓ కి వివరించారు. గ్రామపంచాయతీ వర్కర్లు చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తున్నారు.మరియు వాళ్లకు అనేకమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి, సంబంధించిన పనిముట్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామపంచాయతీ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రతి కార్మికుడికి ఐదు లక్షల ఇన్సూరెన్స్ వర్తింప చేయాలని , ప్రమాదవశాస్తూ మరణించిన కార్మికులకు కుటుంబీకులకు 10 లక్షలు అందజేయాలి, కార్మికుడు చనిపోయిన కుటుంబ సభ్యులకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం అవకాశాలు కల్పించాలని అని అన్నారు. ఎస్ టి వో లో ఇచ్చిన చెక్కుల డబ్బులు కార్మికుల ఖాతాలో వెంటనే జమ చేయాలని వారు కోరారు.కార్మికులను అక్రమంగా తొలగించడం ఆపాలి అధికారుల వేధింపులు జరగకుండా చూసుకోవాలి గ్రామపంచాయతీ కార్మికులు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయి అలాంటి కార్మికులను వేధించడం సరైన పద్ధతి కాదని అన్నారు.గ్రామపంచాయతీ అధికారులకు అవార్డులు వస్తున్నాయి అంటే కారణం కార్మికులే అని గుర్తించాలి వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలన్నీ మాటల రూపంలో కాకుండా పనిచేసే నిరూపించాలని వారు ఎద్దేవా చేశారు.తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నల్ల సామి, కురుమన్న, అంజిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

ప్రజా గొంతుక మార్చి 5 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు.పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు నడుము పరీక్ష నిర్వహించడం జరిగింది.మండల వ్యాప్తంగా ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి విద్యార్థులు అన్ని గ్రూపులకు కలిసి 218 మంది గాక 208 మంది హాజరయ్యారని,గురువారం నేడు రెండవ సంవత్సర విద్యార్థులకు పరీక్ష నిర్వహించడం జరుగుతోంది అని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు.



# జోగులాంబ గద్వాల జిల్లా డిపిఓ కి వినతి పత్రం అందజేసిన

ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్, సిపిఐ, ఎంఎల్, న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకుడు హరీష్ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు, రెండు నుండి ఐదు నెలలు పెండింగ్ లో ఉన్నాయి



– రాష్ట్ర ప్రభుత్వమే నియమించిన పి, ఆర్, సి, 30 శాతం నివేదిక ప్రకారం కనీస వేతనం 19000 ఇవ్వాలి – ప్రతి నెల 5వ తేదీల్లోగా జీతాలు ఇవ్వాలి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం ప్రతినెల 5వ తారీఖు లోపు జీతాలు చెల్లించాలని వారు కోరారు. గ్రామంలో పరిశుద్ధ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి డిపిఓ గారికి వివరించారు. గ్రామపంచాయతీ వర్కర్లు చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తున్నారు, మరియు వాళ్లకు అనేకమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి, సంబంధించిన పనిముట్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రతి కార్మికుడికి ఐదు లక్షల ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని, ప్రమాదవశాస్తు మరణించిన కార్మికులకు కుటుంబీకులకు 10 లక్షలు అందజేయాలి, కార్మికుడు చనిపోయిన కుటుంబ సభ్యులకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అని అన్నారు. ఎస్ టి వో లో ఇచ్చిన చెక్కుల డబ్బులు కార్మికుల ఖాతాలో వెంటనే జమ చేయాలని వారు కోరారు.కార్మికులను అక్రమంగా తొలగించడం ఆపాలి అధికారుల వేధింపులు జరగకుండా చూసుకోవాలి గ్రామపంచాయతీ కార్మికులు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయి అలాంటి కార్మికులను వేధించడం సరైన పద్ధతి కాదని అన్నారు, గ్రామపంచాయతీ అధికారులకు అవార్డులు వస్తున్నాయి అంటే కారణం కార్మికులే అని గుర్తించాలి వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలన్నీ మాటల రూపంలో కాకుండా పనిచేసే నిరూపించాలని వారు ఎద్దేవా చేశారు.తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో నల్ల సామి, కురుమన్న, అంజి తదితరులు పాల్గొన్నారు




# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత...

– ప్రొఫెసర్ వి. నతానియల్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం కొలనూరు గ్రామంలోని ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు గ్రామ వాస్తవ్యులు, పాఠశాల పూర్వ విద్యార్థి, నేటి ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ వి. నతానియల్ 4 వేల విలువైన పరీక్ష ప్యాడ్లు, కంపాస్ బాక్సులు, పెన్నులను విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు అందరూ మంచి జిపిఏతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూరి యేసుదాసు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు నతానియల్ ప్రొఫెసర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# సీసీ రోడ్ ప్రారంభించిన కొలను హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ పరిధిలోని బాపు నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడవటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా సమస్యపై స్పందించి ఇంచార్జి శ్రీధర్ బాబు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 24,50,000 రూపాయలు మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంటయ్య, గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దయ్య ,ఆగమయ్య, జెస్సి, ఈశ్వర్, వీరేష్ , మల్లికార్జున్ రావు,బాపు నగర్ కాలనీ అధ్యక్షులు జగదీష్ గౌడ్, డివిజన్ నాయకులు ఎండీ . జాకీర్, రాధాకృష్ణ, ఖయుమ్, ప్రదీప్, రాజు గౌడ్ మహిళ నాయకురాలు ఏ –బ్లాక్ ప్రధాన కార్యదర్శి అశ్విని, డివిజన్ మహిళ అధ్యక్షురాలు సుజాత మరియు జ్యోతి, లత, సంగీత, మమత, హైమావతి రెడ్డి, సంగమ్మ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి పార్టీ పుంజుకుంటుంది కొండా విశ్వేశ్వర్ రెడ్డి

భారతీయ జనతా పార్టీ నూతన జెండా దిమ్మె పూజ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు శ్రీరాములు అందెల చేవెళ్ల పార్లమెంట్ వ్యాప్తంగా 100 అధునాతన భారతీయ జనతా పార్టీ జెండాలను ఏర్పాటు చేస్తాం – కొండా విశ్వేశ్వర్ రెడ్డి

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి మరియు వీరకర్ణ రెడ్డి ఆధ్వర్యంలో నూతన బిజెపి జెండా కొరకు నిర్వహించినటువంటి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల శ్రమతో చేవెళ్ల పార్లమెంటు వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ అధునాతన జెండాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీకి అనుకూల వాతావరణం నెలకొందని, రానున్న రోజుల్లో తెలంగాణలో మరింత బలంగా భారతీయ జనతా పార్టీ పుంజుకుంటుందని మరియు సంస్థాగతంగా పార్టీని పటిష్టంగా చేసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలను గెలుచుకునే దిశగా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. అనంతరం బడంగ్ పేట్ లోని శివ సాయి నగర్ కాలనీలో పర్యటించి కాలనీవాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యను పరిశీలించి స్థానిక కార్పొరేషన్ కమిషనర్ కి ఫోన్ కాల్ చేసి వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఓబిసి మూర్చ రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి, బిజెపి సీనియర్ నాయకులు సామ సంజీవరెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు రమాదేవి శ్రీనివాస్, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, తర్రే మల్లేష్ యాదవ్, శ్రీశైలం చారి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వేణు గౌడ్, జక్కడి మధుసూదన్ రెడ్డి, చిత్రం శ్రీనివాస్, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు లాల సందీప్, పాలుబాయ్ లక్ష్మణ్, రేసు నరసింహ రెడ్డి, రావుల మల్లేష్, శివరాం రెడ్డి, కుంటి భాస్కర్, నిమ్మల రవికాంత్ గౌడ్, రాంబాబు, దేశపాక జగన్, ఏ శ్రీనివాస్ గౌడ్, మంగాపతి నాయక్, మోతిలాల్ నాయక్, జక్కడి సురేందర్ రెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జిల్లా దిశా కమిటీ సభ్యులు అంబోజి శ్రీనివాస్, సామ సుధాకర్ రెడ్డి మహిళా మోర్చా నాయకురాళ్లు నివేదిత, అర్చన, పద్మ, మీనాక్షి, బాలమని, బీజేవైఎం నాయకులు ప్రవీణ్ గౌడ్, క్యారగారి.అరవింద్, భరత్ ముదిరాజ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరానికి ప్రపంచ స్థాయి పరిశ్రమలు

రేపు మంత్రి శ్రీధర్ బాబు పర్యటన జయప్రదం చేయండి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నేత

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పర్యటన రేపు మహేశ్వరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారని కేఎల్ఆర్ చెప్పారు.ఇవాళ రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, డీసీపీ సునీతారెడ్డి సహా పోలీస్ విభాగాధిపతులతో కలిసి మంత్రి పర్యటన స్థలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఫోర్త్ సిటీతో మహానగరంగా మారే ఈ ప్రాంతంలో ఆధునిక హంగులతో డీసీపీ కార్యాలయం నిర్మించనున్నాట్లు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు కేఎల్ఆర్.జెన్నాయిగూడలో ప్రపంచ స్థాయి హంగులతో ఏర్పాటు కానున్న లెన్స్ కార్ట్ పరిశ్రమ భూమిని పరిశీలించారు.ఈ పరిశ్రమలో స్థానికులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని లెన్స్ కార్ట్ ప్రతినిధులను కిచ్చెన్నగారు కోరారు.ప్రభుత్వ భూమిలో జరిగిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని పోలీసులకు సూచించారు కేఎల్ఆర్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు నరసింహ, బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, కృష్ణానాయక్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, సుభాన్ యాదవ్, సరికొండ పాండు సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాలు అందించడం అభినందనీయం

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్. ప్రజా గొంతుక న్యూస్,(మార్చి 5) సూర్యాపేట:




సువెన్ ఫార్మా సహకారంతో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఉపకార వేతనాలు అందించడం అభినందనీయమని సూర్యాపేట జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ ప్రశంసించారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో విద్యార్థినీ, విద్యార్థులకు 420 మందికి ఒక్కొక్క విద్యార్థి తరగతుల స్థాయిని బట్టి రూ. 10 వేలు, 7,500, 5,000, రూపాయల విలువైన స్కాలర్ షిప్స్ చెక్కులను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఈ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సువెన్ ఫార్మా, అక్షర ఫౌండేషన్ సేవలను వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో విద్యార్థులు అకాడమీక్ పరీక్షలతో పాటు పోటీ పరీక్షల్లోనూ రాణించాలని అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్ రావు సూచించారు. ఈ సందర్భంగా సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు చేసిన సైన్స్ ప్రయోగాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. విద్య, వైద్యం, వైజ్ఞానిక, సాంస్కృతిక, సామాజిక, కళారంగాల్లో విశేష సేవలను అందిస్తున్నట్టు అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస శృతిరాంకుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సువెన్ ఫార్మా హెచ్ ఆర్ వెంకట రమణ, పీ ఆర్ వో సైదులు, జీవన్, అక్షర ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రుద్రంగి కాళిదాసు, పాల్వాయి వెంకన్న, నజీర్ భాషా, అప్పారావు, మద్రు ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# చల్లాలక్ష్మికాంత్శృతిదంపతులపెళ్లిరోజుసందర్భంగా

వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో గోశాలలో ఆవులకు ఆహారం పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి 5) సూర్యాపేట:




జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి, వాసవి క్లబ్ ఐపిసి కో ఆర్డినేటర్ చల్లా లక్ష్మికాంత్ శృతి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వాసవి వనితా క్లబ్ ప్రెసిడెంట్ మిట్టపల్లి శ్రీదేవి, గోసేవ డిస్ట్రిక్ట్ ఇంఛార్జ్ మిట్టపల్లి రమేష్ ఆధ్వర్యంలో కాదరాబాద్ సమీపంలోని శ్రీ రామ్ గోపాల్ గోశాల నందు గోవులకు కూరగాయలు, అరటిపండ్లు, ఆకుకూరలు , అటుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రమేష్ శ్రీదేవి దంపతులు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి , వ్యాపారవేత్త చల్లా లక్ష్మికాంత్ శ్రతి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా గోశాల నందు ఆవులకు ఆహారం అందజేయడం సంతోషంగా వుందని వారు అన్నారు. చల్లా లక్ష్మికాంత్ శృతి దంపతులకు వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆశీస్సులు లభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడుగుంట్ల లక్ష్మి, పాలవరపు భవాని, బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లు..

నియోజకవర్గానికి నాలుగు సంవత్సరాలల్లో 14 వేల ఇండ్లు..లబ్ధిదారులు ఎవరు దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోకూడదు..
కాంగ్రెస్ సర్కార్ లో దళారి వ్యవస్థకు తావు లేదు.. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:





ఓదెల మండలం శానగొండ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి భూమి పూజ చేసి స్థానిక నాయకులతో కలిసి ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని దాని కింద ఆ గ్రామానికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అందులో భాగంగా మొదటి విడుతగా ఓదెల మండలంలోని శానగొండ గ్రామాన్ని ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చడానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ గ్రామంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు సంక్షేమ పథకాలు కూడా అందుతున్నాయని అన్నారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో సంవత్సరానికి 3500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. నాలుగు సంవత్సరాలకు ఒక్కో సంవత్సరానికి 3500 చొప్పున 14వేల ఇండ్లు ఈ నియోజకవర్గనికి మంజూరు చేసే అవకాశం ఉందని అలాగే ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఐదు లక్షలు ఇచ్చి ఇల్లు కట్టిస్తుందన్నారు. గతంలో వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో 2004 నుంచి 2014 వరకు ఇల్లు లేని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చింది అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పది సంవత్సరాలు పాలన చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఏ ఒక్కరి కూడా ఇల్లు ఇవ్వలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్ళీ ఇందిరమ్మ ఇల్లు ఇల్లు లేని వారికి ఇవ్వడం జరుగుతుంది అన్నారు. గతంలో కట్టిన ఇండ్లకు గాని ఎలాంటి బిల్లులు ప్రభుత్వం ఇవ్వదని, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా కొత్తగా కట్టిన ఇండ్లను యాప్ ద్వారా ప్రభుత్వం పరిశీలించి ఇంటికి దశల వారీగా మొత్తం ఐదు లక్షలు ప్రభుత్వం ఇస్తుంది అన్నారు. కొత్తగా ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారు ఎవరైనా మిమ్ములను ఎవరైనా డబ్బులు అడుగుతే నాకు నేరుగా ఫోన్ చేయాలని ఎవరికి కూడా ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వకూడదని ఎమ్మెల్యే పకడ్బందీగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూలప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్, నీర్ల శ్రీనివాస్, అక్కం రమేష్, రంగు శంకర్, చొక్కారావు, సమ్మి రెడ్డి, అరెల్లి శివాజీ గౌడ్,అశోక్,నంద్రా తిరుపతి, జీల తిరుపతి, ఐలయ్య, కుమార్ మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు మరియు ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## నాణ్యమైన బంగారాన్ని విక్రయించి వినియోగదారుల మన్ననలు పొందాలి

బొడ్రాయిబజార్ లో నూతన భవాని జ్యూయలరీ దుకాణం ప్రారంభం
ప్రజా గొంతుక న్యూస్,(మార్చి 5) సూర్యాపేట:

నాణ్యమైన బంగారాన్ని విక్రయించి వినియోగదారుల మన్ననలు పొందడమే లక్ష్యంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయిబజార్ లో నూతనంగా భవాని జ్యూయలరీ దుకాణం ను ప్రారంభించినట్లు జ్యూయలరీ దుకాణం నిర్వాహకులు మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బొడ్రాయిబజార్ లో తాను సొంతంగా నూతనంగా ఏర్పాటు చేసిన భవాని జ్యువెలర్స్ ను ప్రారంబించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ దుకాణంల వెండి, బంగారు వస్తువులను నాణ్యతతో తక్కువ తరుగుతో నమ్మకంగా వినియోగదారులకు అందించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు తమ దుకాణాన్ని సందర్శించి ఆధరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సలిగంటి వీరేందర్, మకట్ లాలు, చలపతిరావు, దోసకాయల పని నాయుడు, నాగు నాయక్, రవి వర్మ, డాక విజయలక్ష్మి, వెలుగు కలమ్మ, పద్మ, వెంకటేష్, నాగరాజ్,సాయి, నిహాల్, ఉపేందర్, వెంకటాచారి, గుడిసె వెంకన్న, దాసరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మాంగ్ సమాజ్ పాలిటా శాపంగా మారిన వర్గీకరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల జాబితాలో పేర్కొనబడిన (59) కులాల్లో మాంగ్ (ఎం.ఏ.ఎన్.జి) కులం ఒకటి (క్రమ సంఖ్య 42) మాతృ భాష 'మరాఠీ'. గౌరవంగా ఒకరికొకరు శరణాత్ అని సంభోధించుకుంటారు. మాంగ్ సమాజ్ ప్రజలు ప్రధానంగా రాజస్థాన్ నుంచి కర్ణాటక వరకు,ఒడిస్సా నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు దేశంలోని పదకొండు రాష్ట్రాలలో నివసిస్తున్నారు. తెలంగాణాలో నివసించే వారిలో దాదాపు 90 శాతం మంది కాయకష్టం చేసే నిరుపేదలు ఇప్పటికి ఆర్డీవో కార్యాలయం నుంచి కులం సర్టిఫికెట్ తీసుకోవడానికి మాంగ్ కులస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో మాంగ్ కులం ప్రజలు నిరక్షరాస్యత, పేదరికం కారణంగా ఆర్డీవో కార్యాలయం నుంచి కులం సర్టిఫికెట్ పొందడంలో ఎదురయ్యే ఇబ్బందులను భరించలేక, తహశీల్దార్ కార్యాలయం నుంచి కులం సర్టిఫికెట్ సులభంగా పొందడానికి అవకాశం ఉన్న కులం పేర్లతో కులం పత్రం పొంది, దానినే కొనసాగిస్తూ ఉన్నారు. ఇటీవల జరిగిన కుల గణనలో కూడా అదే పునరావృతం అయ్యింది. ఈ విధంగా తప్పుగా కుల పత్రం తీసుకున్నవారు భవిష్యత్తులో ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంది.ఈ సమస్యను పరిష్కరిస్తూనే, మాంగ్ కులపత్రం తహశీల్దార్ కార్యాలయం ద్వారా జారీ చేయాలనే ప్రతిపాదనపై తగు సమాచారాన్ని పంపవల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లను కోరింది. విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో వెనుకబడిన ప్రజలను, మహాత్మా జ్యోతిబాపూలే యొక్క గురువు, ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు'లహుజి సాళ్వే',మాతా సావిత్రిబాయి యొక్క మొదటి ఉత్తమ విద్యార్థి 'ముక్తా సాళ్వే' సాహిత్య సామ్రాట్ డా.'అన్నాభావ్ సాఠే' మొదలగు మహనీయుల జయంతి ఉత్సవాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ, షెడ్యూల్డ్ కులాలల్లో ప్రత్యేక వర్గాల ఉప వర్గీకరణ జరిగి, రిజర్వేషన్స్ ఫలాల్లో అందరితో పాటు మాంగ్ కులానికి కూడా తగు అవకాశాలు లభించి,అభివృద్ధి పథంలో రావడానికి అవకాశం ఉంటుందని ఏంతో ఆశతో ఏదురుచూశాము. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం,తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల్లోని ప్రత్యేక వర్గాల ఉప వర్గీకరణ పై ఏర్పాటుచేసిన ఏక సభ్య కమిషన్ సమర్పించిన నివేదికను ఆమోదం తెలిపి, మాంగ్ కులంను, అత్యంత వెనుకబడిన కులముగా గుర్తించి గ్రూప్–1లో చేర్చడం జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి రాష్ట్రంలో హిందూ,సిక్కు,బౌద్ధ మతమును కలిపి మాంగ్ సమాజ్ ప్రజల మొత్తం జనాభా 13,365 గా నమోదైంది. కానీ నిజానికి జనాభా లక్ష పైచిలుకు ఉంటుంది. కులం పత్రం వేరే కులం పేరుతో తీసుకోవడం వలన జనాభా లెక్కల్లో నిజమైన కులం పేరును నమోదు చేయబడలేదు. ప్రస్తుతం కమిషన్ వారు తెలంగాణ రాష్ట్రంకు సంబంధించి మాంగ్ కులం జనాభా 13,260 గా చూపెట్టారు. గతంలో (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో) జరిగిన ఎస్సి వర్గీకరణలో,మాంగ్ కులంను గ్రూప్ %దీ%లో ఉంచడం వలన, కొంత మందికి ఉద్యోగాలు లభించాయి. అంతే కాకుండా మాంగ్, మాదిగ కులాలకు సారూప్య లక్షణాలు కూడా ఉన్నాయి. ప్రజలు సహవాసాలు కూడా దగ్గరగా ఉంటాయి. ప్రతి సంవత్సరం లాగే, ఈసారి కూడా 'మాదిగ గ్లోబల్ డే-2024' పేరుతో తేదీ:14.12.2024 రోజున (హొటల్ దస్పల్ల, జూబ్లీహిల్స్ హైదరాబాద్ లో మాదిగ,మాంగ్ చమార్ కులాల గ్లోబల్ ఇంటెలెక్టుల్ ఫోరమ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఆ సమావేశానికి దేశం నలుమూలల నుంచి మాంగ్ సమాజ్ ప్రజలు హాజరయ్యారు. దానికి ముఖ్య అతిథి రూపంలో మన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు కూడా హాజరయ్యారు. ప్రస్తుత ఎస్సి వర్గీకరణలో ఆ మూడు కులాల్లో, మాదిగ మరియు చమార్ కులంను ఒకటే గ్రూప్ క్రిందికి (గ్రూప్-2) చేర్చబడగా, మాంగ్ కులాన్ని మాత్రం వేరే గ్రూప్ కిందికి అనగా గ్రూప్-1 కిందికి చేర్చారు.ఈ చర్య మాంగ్ కులం ప్రజలలో తీవ్ర ఆందోళనకు, మనోవేదనకు కారణమయ్యింది. అంతేకాకుండా కులం పత్రం పొందటం లో ఉన్న ఇబ్బందుల దృష్ట్యా, రాష్ట్రంలో నివసించే మాంగ్ ప్రజలలో అత్యధిక మంది అనగా ఆదిలాబాద్ జిల్లాలో 50 శాతం, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్ మరియు జగిత్యాల్ జిల్లాలో 100 శాతం, హైదరాబాద్ మహానగరం పరిధిలోని హైదరాబాద్,రంగారెడ్డి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో దాదాపు 95 శాతం మంది మాంగ్ ప్రజలు తహశీల్దార్ కార్యాలయం నుంచి 'మాదిగ' కులం పేరుతో కులం పత్రాలు తీసుకున్నారు. అందులో విద్యార్థులు, ఉద్యోగులు కూడా ఉన్నారు. కావున ప్రస్తుతం జరుగుతున్న ఎస్సి ఉప వర్గీకరణలో,మాంగ్ కులాన్ని గ్రూప్-1 లో ఉంచడం,ఏ మాత్రం ప్రయోజనం కాదు. అది శాపముగా మారి, మాంగ్ కులానికి అత్యధికంగా నష్టంను కల్గించి, మాం %శ్రీ%గ్ కులం రెండు గ్రూపులుగా( కేటగిరీ 1,2) విభజనకు గురి కావడమే లేదా తెలంగాణాలో తన అస్థిత్వాన్ని కోల్పోవడమో జరిగే అవకాశం ఉంది. ఎందుకంటే ప్రస్తుతం తెలంగాణాలో నివసించే వారిలో దాదాపు 80 శాతం మంది మాంగ్ సమాజ్ ప్రజలు 'మాదిగ కులం' (క్రమ సంఖ్య 31) పేరుతో కుల పత్రాలు తీసుకున్నారు. 9 శాతం రిజర్వేషన్ మూలంగా లభించే అధిక అవకాశాలు, ప్రయోజనాలు పొందడం కోసం వారు గ్రూప్ 2 లోనే కొనసాగితే, ఒకవేళ గ్రూప్ 1 లో ఉంచబడిన మిగిలిన 20 శాతం మంది మాంగ్ ప్రజలు, 1 శాతం రిజర్వేషన్ వలన సరైన అవకాశాలు పొందలేక మరింత వెనుకబాటుతనానికి గురయ్యి, తెలంగాణాలో తమ అస్థిత్వం ను కోల్పోయే ప్రమాదంలో ఉన్నారు. ఏక సభ్య కమిషన్ వారికీ మాంగ్ కులాన్ని ఎస్సి ఉపవర్గీకరణలో క్యాటగిరి-1 కిందికి చేర్చడాన్ని అభ్యంతరం తెలుపుతూ, మరొకసారి పునఃపరిశీలన చేసి, గతంలో మాదిరిగా ఇప్పుడు కూడా మాంగ్ కులాన్ని మాదిగ కులం ఉన్న గ్రూప్-2 లోకి మార్చి సరైన విధంగా సామాజిక న్యాయం చేయవలసిందిగా కోరడం జరిగింది. త్వరలో ప్రభుత్వం వర్గీకరణకు చట్టబద్ధత కల్పించు ప్రక్రియలో భాగంగా, ఎస్సి ఉప వర్గీకరణ తెలంగాణలో నివసించే మాంగ్ సమాజానికీ శాపంగా మారకుండా వరంగా లభించేటట్లు, తగు న్యాయం చేయవల్సిన భాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉంది.గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్‌రాష్ట్ర అధ్యక్షులు మాంగ్ సమాజ్ తెలంగాణ – 8106549807

# సామజిక సేవలో బిటిఆర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

స్కూల్ ఫర్నిచర్ ని అందజేసిన బి. టి.ఆర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో బి.టి.ఆర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమీపంలోని ప్రభుత్వం పాఠశాలకి టీచర్ టేబుల్స్ ని అందజేశారు.తుమ్మలూరు రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు బిటిఆర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డీజే .జగన్నాథ రాజు మరియు ఎస్.నర్సింహారెడ్డి (సింహారెడ్డి) సహకారంతో ఈ టీచర్ టేబుల్స్ ని అందజేశామన్నారు.తుమ్మలూరు గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకి నాణ్యమైన విద్య, మెరుగైన సదుపాయాలు అదించటం కోసం భవిష్యత్తులో బిటిఆర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున మరిన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిప్రకాష్ , బిటిఆర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జెఎస్ఎన్ .రెడ్డి, కే .నాగేశ్వరావు, ఎన్.చంద్రశేఖర్ మరియు గ్రామ యువకులు యాదగిరి, బాబు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ప్రారంభించిన కొలను హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ పరిధిలోని బాపు నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడవటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా సమస్యపై స్పందించిన హన్మంత్ రెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబుతో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 24,50,000 రూపాయలు మంజూరు చేయించారు.ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంటయ్య, గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దయ్య ,ఆగమయ్య, జెస్సి, ఈశ్వర్, వీరేష్ , మల్లికార్జున్ రావు,బాపు నగర్ కాలనీ అధ్యక్షులు జగదీష్ గౌడ్, డివిజన్ నాయకులు ఎండీ . జాకీర్, రాధాకృష్ణ, ఖయుమ్, ప్రదీప్, రాజు గౌడ్ మహిళ నాయకురాలు ఏ -బ్లాక్ ప్రధాన కార్యదర్శి అశ్విని, డివిజన్ మహిళ అధ్యక్షురాలు సుజాత మరియు జ్యోతి, లత, సంగీత, మమత, హైమావతి రెడ్డి, సంగమ్మ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా ఆత్మహత్య

భర్త వేధింపులు తట్టుకోలేక ఉరివేసుకున్న మహిళ
ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 5, జవహర్ నగర్ ప్రతినిధి.



మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది. పోలీసులు వివరాల ప్రకారం... బాలాజీ నగర్ ముత్తుస్వామి కాలనీలో నివాసం ఉండే దాసరి మహేష్ తండ్రి రాములు వయస్సు 22 సంవత్సరాలు అను వ్యక్తి ఒక సంవత్సరం క్రితం అదే కాలానికి చెందిన ఓనిగార్ల రమ్యను వయసు 23 సంవత్సరాలు ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఆ తర్వాత ఇద్దరు కలిసి ముత్తుస్వామి కాలనీలో నివాస ఉంటున్నారు. అయితే దాసరి మహేష్ పెళ్లి చేసుకున్న దగ్గర నుంచి ఎటువంటి పని లేకుండా జులాయిగా తిరుగుతూ, తాగుడుకు అలవాటు పడ్డాడు. అదేవిధంగా తన భార్య అయిన దాసరి రమ్యను మానసికంగా వేధిస్తున్నాడు. తాగడానికి డబ్బులు కావాలని రోజు వేధిస్తున్నాడు. అయినా ఇట్టి విషయంలో రమ్య తన తల్లిదండ్రులకు తెలుపలేదు. అయితే గత రెండు రోజుల క్రితం మహేష్ బాగా తాగి రమ్యను కొట్టడం జరిగింది. ఈ విషయంలో రమ్య తన తల్లిదండ్రులకు తెలుపగా సముదాయించి ఇంటికి పంపించారు. తేదీ 04. 03. 2025 నాడు రాత్రి 8 గంటల సమయంలో మహేష్ తన భార్యతో గొడవపడి ఇంట్లో నుండి బయటకు వెళ్లి పోయాడు. దాంతో మనస్థాపానికి గురైన రమ్య అర్ధరాత్రి మూడు గంటల సమయంలో తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కి బెడ్ షీట్ తో ఉరి వేసుకున్నది. అప్పుడే ఇంటికి వచ్చిన మహేష్ తలుపు కొట్టగా రమ్య ఎంతకీ తలుపు తీయకపోవడంతో చుట్టుపక్కల వారికి తెలియపరచగా వారు వచ్చి తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా రమ్య ఇంట్లో గల ఫ్యాన్ కు ఉరి వేసుకొని వేలాడుతున్నది. వెంటనే క్రిందికి దింపి చూడగా శ్వాస ఆడటం లేదు. 108 అంబులెన్స్ కి ఫిర్యాదు చేయగా వారు వచ్చి పరీక్షించి చనిపోయినదని తెలిపినారు. కావున రమ్య మృతికి తన అల్లుడైన దాసరి మహేష్ తన కూతుర్ని మానసికంగా, శారీరకంగా వేధించడం వల్ల తన కూతురు ఆత్మహత్య చేసుకున్నదని రమ్య తల్లి ఐలమ్మ ఫిర్యాదు మేరకు దాసరి మహేష్ పై కేసు నమోదు చేయడం జరిగింది. అతనిని అదుపులోకి తీసుకొని దాసరి మహేష్ ను రిమాండ్ కు తరలించడం జరిగిందని పోలీసులు తెలిపారు.

## .టాలెంట్ టెస్ట్ లోసెకండ్ ప్రైజ్‌లిసాధించిన దెందుకూరు ప్రాథమిక పాఠశాల(ఎస్సీకాలనీ)విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిరలో నిర్వహించిన శ్రీకృష్ణ ట్రస్ట్ వారు నిర్వహించిన మధిర మండల ప్రాథమిక స్థాయి టాలెంట్ టెస్ట్ లో దెందుకూరు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సెకండ్ ప్రైజ్ సాధించినారు. ఈ టాలెంట్ టెస్ట్ కు హాజరైన విద్యార్థులు 3వ తరగతి నుండి పగిడిపల్లి. మహంత్ చంద్ర, 4వ. తరగతి నుండి బొబ్బిల్లపాటి. లక్ష్మీప్రియ, 5వ. తరగతి నుండి నంద్రు. శ్రీనిధి ఈ విజయాన్ని సాధించిన చిన్నారులను పాఠశాలప్రధానోపాధ్యాయులు డి.శ్యామలరావు గారు, మరియు ఉపాధ్యాయులు.జి సునీత, బి.నాగరాజు, %ంఎ%. మహమ్మద్,విద్యార్థుల తల్లి- తండ్రులు మరియు ఎస్సీ కాలనీ పెద్దలు అభినందించినారు.

## కామారెడ్డి జిల్లా డీ ఎం అండ్ హెచ్ ఎం డాక్టర్.చంద్రశేఖర్ వినతి పత్రం ఇచ్చిన డాటా ఎంట్రీ ఆపరేటర్స్

ప్రజా గొంతుక/వరంగల్/ ప్రతినిధి(నవీన్):



ఎన్ హెచ్ ఎం కాంటాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్.ఏఐటీయూసీ అనుబంధ సంఘం.ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ మిషన్ పనిచేస్తున్న డేట ఎంట్రీ ఆపరేటర్లకు 60వ జీవో అమలు చేయాలని కామారెడ్డి ప్రభుత్వ వైద్య డీఎంహెచ్వో చంద్రశేఖర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న డాటా ఎంట్రీ కార్మికులకు కనీస వేతనాలు లేక అనేక ఇబ్బందులు గురవుతున్నామని ప్రభుత్వాలు మారిన వైద్య హెల్త్ సెంటర్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం సుప్రీంకోర్టు జీవో ప్రకారం ఇవ్వాలని రోజు రోజుకు నిత్యవసర ధరలు ఇతర ధరలు ఆకాశానందుతున్న ఎన్ హెచ్ ఎం పనిచేస్తున్న ఉద్యోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్రాలు ఉన్నాయని కనీస వేతనాల కోసం రాష్ట్రవ్యాప్తంగా 06-03-2025 రోజున హైదరాబాద్ కోఠిలో ఉన్న డైరెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించి అనంతరం డైరెక్టర్ కి మా సమస్యల పైన సమస్యలు పరిష్కరించాలని ధర్నా వెళ్ళుటకు కామారెడ్డి డిహెచ్ఓ గారి తెలియడం జరిగింది.ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్.ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా అనుబంధము సంఘం. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్ , సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. దశరథ్, అఖిల్ గౌడ్, బలు , సిద్దు, సాగర్, స్వాతి , గీత, దివ్య,ఉదయ్, ప్రవీణ , భవాని, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

## నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డివైఎఫ్ఐ సభ్యత్వ క్యాంపియన్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు యువతి యువకులకు అందిస్తూ ఉద్యోగ క్యాలెండర్ ను ప్రకటిస్తామని చెప్పిన హామీలు ఏమయ్యాయి అని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 4000 రూపాయలు అందిస్తామని చెప్పిన పాలకులు నాటి మాటలు నేటి మూటలుగా మాత్రమే మిగులాయని అయన విమర్శించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి అవకాశాల కోసం ఉద్యోగ అవకాశాల కోసం ఎంతోమంది నిరుద్యోగులు ప్రిపేర్ అవుతున్నారు. వారిని దృష్టిలో పెట్టుకొని ఉచిత కోచింగ్ సెంటర్ లని ప్రారంభించాలని సూచించారు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యాన్ని పూర్తిస్థాయిలో ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కురుమూర్తి, సాయి, రంజిత్, అరవింద్ చందులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిషప్ దుర్గం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

హుజూర్ నగర్ నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ మీసా దేవసహాయం
సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ ఉపాధ్యక్షులు రెవ అన్నెపాక రవి కాంత్
సూర్యాపేట జిల్లా సహకార్యదర్శి రెవ. యం. వి. పీటర్





ప్రజా గొంతుక న్యూస్,(మార్చి5) సూర్యాపేట: శాంతినగర్, సూర్యాపేట బేతెస్థ మినిస్ట్రీస్ ఫౌండర్, తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ నాయకులు, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్ నివాసంలో శుభాకాంక్షలు తెలిపిన సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ కమిటీ సభ్యులు పలువురు పాస్టర్స్ ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువా, పూల బొకే తో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. మీసా దేవసహాయం, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు రెవ. అన్నేపాక రవికాంత్, జిల్లా సహాయకార్యదర్శి రెవ. యం. వి. పీటర్ లు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ బిషప్ దుర్గం ప్రభాకర్ సామాజిక సేవా రంగంలో వర్గ, వర్ణ బేధం, కుల, మతం బేధం లేకుండా అందరిని కలుపుకొని పోయే గొప్ప మనసున్నా వ్యక్తి అనీ,నిగర్వి నిడారంబరుడు మృదుస్వభావి మంచి మనసున్న మహారాజు సేవలో గుణవంతుడు దానంలో ధనవంతుడు ప్రతినిత్యం ప్రజా సేవలో నడుస్తున్న ప్రజా సేవకుడు నిత్యం పలు రకాల స్వచ్ఛంద కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు సేవ చేస్తున్న సేవా తత్పరులు నిరుపేద కుటుంబం నుంచి వచ్చి ప్రజల మనిషిగా ప్రజాసేవకై తన జీవితాన్ని అర్పితం చేస్తూ అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ నేడు తన చర్చినే కాక పలు బ్రాంచీలను స్థాపించి పేద ప్రజలను ఆత్మీయంగా బలపరుస్తున్నడని, ఇప్పటికే రెండు సార్లు సామాజిక సేవలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవార్డు పొందుకున్నారని, ఇంకా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలనీ కోరుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారికోసం ప్రత్యేక ప్రార్ధన చేశారు. ఈ కార్యక్రమాలు లో బేతెస్థ మినిస్ట్రీస్ డైరెక్టర్ దుర్గం హెప్సిబా హుజూర్నగర్ నియోజకవర్గ చైర్మన్ రెవ. తలకప్పల దయాకర్, సలహాదారులు రెవ. ఉటుకూరి రాజు,సూర్యాపేట రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రిస్టోఫర్ మామిడి క్రిస్టోఫర్, బచ్చలకూరి విక్రమ్,దుర్గం అంజి, దుర్గం గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## పుట్టగొడుగుల వాటర్ ప్లాంట్

ప్రజా గొంతుకు ప్రతినిధి ఎలిగేడు

మినరల్ ప్యూరిఫైడ్, ఫ్రెష్ ఇవి డ్రింకింగ్ వాటర్ కు ప్లాంట్ల నిర్వాహకులు పెట్టిన పేర్లు చదవడానికి వినడానికి బాగానే ఉన్న రుచి నాణ్యత తో తేడా కనిపిస్తుంది. ఎక్కడ చూసిన తుప్పు పట్టిన యంత్రాలు ఏళ్ల తరబడి ఉపయోగిస్తున్న వాటర్ క్యాన్లు పాకురితో కూడిన నీటి నిల్వ ట్యాంకులు పరిసరాల్లో తాండవిస్తున్న అపరిశుభ్రత నిబంధనలేవి పాటించకుండా మండలంలోని మినరల్ వాటర్ ట్యాంకులు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. నీటి శుద్ధి పేరిట దోపిడీ చేస్తున్నాయి అధికారుల నిఘా కరవడంతో వారి ఆగడాలకు అంటే లేకుండా పోతుంది అధికారులు ఇక్కడ ప్రకారం కొన్ని ఉంటే అనధికారంగా ఎన్నో ఉన్నాయి కొన్ని వాటికి బిఎస్ఐ గుర్తింపు లేదు? పట్టించుకునే వారు లేక బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ అనుమతులు లేకుండా మండలంలో వ్యాపారులు అనేక కంపెనీల పేర్లతో అక్రమంగా నీటిని వ్యాపారం చేస్తున్నారు. కేవలం ట్రేడ్ లైసెన్స్ చూపిస్తూ ప్రజలను అయో మయానికి గురి చేస్తున్నారు. నిబంధనలు కరువునిబంధనల ప్రకారం వాటర్ ప్లాంట్లో ఎయిర్ కండిషన్ లతోపాటు కెమికల్ ల్యాబ్ మైక్రో బయాలజీ ల్యాబ్ వాటర్ ఫిల్లింగ్ గది, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ బి ఎస్ ఐ ఉండాలి ప్లాంట్ పూర్తిగా స్టేయిన్ లెసు స్టీల్ తో ఉండాలి. అధికారులు ప్రతి మూడు నెలలకు ఒకసారి తనిఖీలు చేసి నీటి నమూనాలు పరీక్షలు చేయాలి సంతృప్తికంగా ఉంటేనే లైసెన్సులు జారీ చేయాలి. అంతకుముందు అనుమతులు ఇచ్చి ఉంటే రెన్యువల్ చేయాలి. ప్లాంట్లు నిర్వాహలకు తోపాటు బాటిళ్లకు ప్యాకెట్లకు ప్రత్యేక అనుమతి ఉంటుంది కానీ అధికారులు పట్టించుకోవడం లేదు నిబంధన ఏమి అమలు కావడం లేదని విమర్శలు ఉన్నాయి.



# పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు






మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లొ ఎర్రుపాలెం మండలం రామపురం గ్రామ వాస్తవ్యులు తాతయ్య నాగుల్ మీరా అమ్మమ్మ రసూల్ బీ గార్ల మనవరాలు షేక్ ఉద్దాండు మనిషా బేగం కుమార్తె అమీన బేగం పుట్టినరోజు సందర్భంగా ఈరోజు వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు అమీనా బేగం కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



# పెద్దయ్య దేవుడి విగ్రహ ప్రతిష్టాపన

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు

ఎలిగేడు మండలం లాల పల్లె గ్రామంలోని రైతులు బుధవారం రైతులు కొలిచే ఆరాధ్య దేవుడైన పెద్దయ్య దేవుడి విగ్రహము గంగల గుట్ట వద్ద ప్రతిష్టాపన చేశారు పంట పొలాలను గొడ్డు గోదాలను రక్షించి రైతులు దేవుడుగా కొలిచే పెద్దయ్య దేవుడి విగ్రహ ప్రతిష్టాపన గ్రామస్తులందరూ కలిసి ప్రతిష్టించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సింగిరెడ్డి ఎల్లవ్వ రాజేశ్వర్ రెడ్డి కళ్లెం రాజిరెడ్డి మామిడి డిల్లేశ్వర్ రెడ్డి బొంతల లక్ష్మయ్య గంగయ్య పెద్ది కొమరయ్య చిగుర్ల రామయ్య కోమటిరెడ్డి మల్లారెడ్డి కోమటిరెడ్డి రాంరెడ్డి లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు



# ధోనియాల పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 5, కొండమల్లేపల్లి.

మండల పరిధిలోని ధోనియాల గ్రామ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని విద్యార్థులు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తయారై తమ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేసి ఆకట్టుకున్నారు. కొంతమంది విద్యార్థులు రాజకీయవేత్తలుగా, తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థి దశలోనే ఉపాధ్యాయులు, రాజకీయవేత్తలు, సైంటిస్టులు ఎలా ఉంటారనేది తమ అనుభవాన్ని చక్కని శైలిలో ప్రదర్శించారు. నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీను, శ్రీనివాస్, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# షమిం అక్తర్ రిపోర్టులో ఉన్న లోపాలను సరి చేసి మాదిగలకు మరియు అన్ని కులాలకు న్యాయం చేయాలి

-గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:



ఎస్సీల వర్గీకరణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ షమిం అక్తర్ నివేదికలో ఉన్న లోపాలను సరి చేసి ఎస్సిలలోని ఉన్న అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందేలా చూడాలనీ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు ధర్మసాగర్ మండల కేంద్రములోనీ ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గంగారపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లుగా జరిగిన పోరాటం మాదిగలకు న్యాయంగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ వాట రావాలని చెయ్యటం జరిగిందని కానీ ఇప్పుడు తెలంగాణాలో అత్యధికంగా జనాభా ఉన్న మాదిగలకు 11 శాతం రావల్సి ఉండగా కమిషన్లో ఉన్న లోపం కారణంగా మాదిగలకు 9 శాతం మాత్రమే వచ్చిందని దాన్ని వెంటనే సవరించి మాదిగల జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు మరియు రేపు ప్రభుత్వం చేపట్టబోయే మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని లేని పక్షంలో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మరో ఉద్యమానికి సిద్ధమవుతమని హెచ్చరించారు మరియు ఉమ్మడి ఎస్సీలను మూడు గ్రూపులుగా కాకుండా పాత పద్ధతిలో ఉన్న విధంగా నాలుగు ఏ బి సీ డీ లుగా వర్గీకరణ చెయ్యాలని కోరారు ఈ ఈకార్యక్రమంలో పుట్ట ప్రశాంత్ మాదిగ.ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు.మాచర్ల బాబు.మాదిగ విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు.సింగారపు పవన్ మాదిగ. ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చిలుక రాజు మాదిగ.ఎంఆర్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి,ఎంఆర్పిఎస్ ఎంఎస్పీ మండల నాయకులు డప్పు కళాకారులు కొట్టే శంకర్ మాదిగ, కొంపాటి స్వామి. సంద్ర సందీప్.గంగారపు శ్రీధర్. మునిగాల శ్రీ పాల్. సింగారపు జనార్ధన్. బొడ్డు కమలాకర్ మాదిగ.పుట్ట నరేష్ మాది,గంగారపు అజిత్ మాదిగ.పులిపాక రాహుల్ మాదిగ.మాచర్ల పౌల్ మాదిగ. తదితరులు పాల్గొన్నారు...

# ఈనెల 10న హైదరాబాద్.లో మరో మిలియన్ మార్చ్

## హైదరాబాద్ మార్చ్ 5 ప్రజా గొంతుక డెస్క్



కోట్లాదిమంది తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సకల జనులు పాల్గొని మిలియన్ మార్చ్ తలపెట్టి సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ఉద్యమకారులకు గత దశాబ్ద కాలం నుండి జరుగుతున్న అన్యాయాలపై నిరసనగా ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ లో మరో మిలియన్ మార్చ్ ర్యాలీని అమరవీరుల గుర్తు చేసుకుంటూ గన్ పార్కు వరకు ర్యాలీ ని విజయవంతం చేయాలని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ పిలుపునిచ్చారు ఆయన మాట్లాడుతూ తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డాన్ని ఆయన అన్నారు తెలంగాణ గడ్డలో అన్యాయాలను అక్రమాలను సహించార ని అన్నారు 1969 లో తొలి తెలంగాణ ఉద్యమం అమరణ నిరాహార దీక్షతో ప్రారంభమైందని ఆనాడు జరిగిన ఉద్యమంలో 369 మంది ఉద్యమకారులు బలయార ని మలిదశ ఉద్యమంలో 1200 మంది చేసిన త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందన్నారు ప్రస్తుత ప్రభుత్వం కేసీఆర్ చేసిన తప్పులు తాము చేయమని తన మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను సంవత్సరం గడిచిపోయిన అమలు చేయకపోవడం దారుణం అన్నారు జై తెలంగాణ అంటూ అమరవీరుల స్ఫూర్తితో మరోసారి 10న మిలియన్ మార్చ్ ప్రశాంతంగా ర్యాలీని నిర్వహిస్తామన్నారు

# చర్ల మండల పోలీసుల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

## ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత ప్రతిభను వెలికి తీసేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అడిషనల్ ఎస్పీ పరితోష్ పంకజ్ వెల్లడించారు.ఛత్తీస్గఢ్ రాష్ట్రం సరిహద్దు ఏజెన్సీ గ్రామాల నుండి కూడా పెద్ద సంఖ్యలో జట్లు పాల్గొంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే యువత ప్రతిభను బయటకు తీసుకొచ్చేందుకు చర్ల పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం నుండి మూడు రోజుల పాటు మండల స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభించారు. చర్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పంకజ్ పరితోష్ తోపాటు భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్లో ఇప్పటివరకు 49 గ్రామాల జట్లు నమోదు చేసుకున్నాయి. ఇందులో జిల్లాకు సరిహద్దులో ఉన్న చత్తీస్గఢ్ రాష్ట్ర గ్రామాల్లో క్రీడాకారులను కూడా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత 3 చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి పెరిగి ఇటీవల మహిళల క్రికెట్లో తనదైన శైలిలో ప్రతిభను కనబరిచి టీమ్ ఇండియా వరల్డ్ కప్ సాధించేలా కృషి చేసిన గొంగిడి త్రిషను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత వారి ప్రతిభను చాటుకునేందుకుకు జిల్లా ఎస్పీ నేతృత్వంలో ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్యం రవాణా వంటి సౌకర్యాలను కల్పించేందుకు ఏజెన్సీ ప్రాంత ప్రజల కోసం జిల్లా పోలీసు శాఖ ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. అనంతరం భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ మాట్లాడుతూ... ఈ పాంతాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, పోలీసు వారు చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సహకరిస్తూ వారి భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.

# బాల సంస్కార్' కేంద్ర విద్యార్థులకు ప్యాడులు, పెన్సిల్,పెన్నుల కిట్స్ పంపిణీ

ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలంలోని పెంబర్తి గ్రామంలో గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్నటువంటి బాల సంస్కర్ కేంద్రాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ పూస్కూరి సోమేశ్వర్ రావు సందర్శించి వారికి చదువుతోపాటు క్రమశిక్షణ,సంస్కారం,మానవత విలువల గురించి వివరించడం జరిగింది.ఐదు నుండి పదవ తరగతి పిల్లలకు ప్యాడులు, పెన్సిల్,పెన్నుల కిట్స్ అందజేయడం జరిగింది.ప్లాస్టిక్ నిర్మూలన లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా వివేకానంద సేవా సమితి ద్వారా గోనెసంచులను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీచర్ కావ్య శ్రీ,వాలంటీర్ మధు,వెంకన్న, శ్రీకాంత్ లు పాల్గొనడం జరిగింది.



# విజయవంతంగా మాదిగల ఆత్మగౌరవ డప్పు ప్రదర్శన ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు








పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగల ఆత్మగౌరవ డప్పు ప్రదర్శన ర్యాలీ ఫెవిలియన్ గ్రౌండ్ నుండి జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగిన మహా ర్యాలీ డప్పు మహా ప్రదర్శన ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు సభ జరిగింది సభా అధ్యక్షత తూరుగంటి అంజయ్య మాదిగ యం ఎస్ పి మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వహించగా ముఖ్యఅతిథిగా ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ అందించిన నివేదికలో తప్పులు తడకలతో ఉన్నందున తక్షణమే సవరణలు చేసి మాదిగ ఉపకులాలకు 11% రిజర్వేషన్ ఫలాలను అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు.మాదిగల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ గ్రూపులుగా కాకుండ %లూ, దీ, జ, ణ%, లుగా వర్గీకరించి జనాభా దామాషా ప్రకారం మాదిగ ఉపకులాలతో 58 కులాలకు న్యాయం జరగాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ కులం యం ఎల్ ఏ లుగా ఉన్న మాదిగలకు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో తక్షణమే మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పైన తెలపబడిన ప్రధాన మూడు ప్రధాన డిమాండ్లతో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల గ్రామాల నుంచి డప్పులతో మాదిగలు ఖమ్మం ఫేవలియన్ గ్రౌండ్కి చేరుకున్నారు.అక్కడనుండి డప్పు వాయిద్యాలతో... రకరకాల విన్యాసాలతో డప్పు మహా ర్యాలీ అంబేద్కర్ విగ్రహ వరకు చేరుకున్నది అక్కడ సభా కార్యక్రమం జరిగింది.జరిగిన సభ కార్యక్రమంలో యం ఎస్ పి మరియు యం ఆర్ పి ఎస్ అనుబంధ సంఘాల జాతీయ, రాష్ట్ర, జిల్లా, నగర, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు, యం ఎస్ పి రాష్ట్ర నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు యం ఎస్ పి ఖమ్మం జిల్లా అధ్యక్షులుతూరుగంటి అంజయ్య మాదిగ యం ఆర్ పి ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ కోలిక పోగు వెంకటేశ్వర్లు, వంగూరి ఆనందరావు, పగిడి కత్తులు ఈదయ్య, గాజుల నరసింహారావు, తూరుగంటి రాము, బాకీ శ్రీను, కూరపాటి ప్రభాకర్, యం ఎస్ యఫ్ జిల్లా అధ్యక్షులు రత్నాకర్ మంద గోపాలరావు చింతిరాల రాజేష్,నాగభూషణం బెల్లంకొండ రవి,తోళ్ళ సురేష్ కంచర్ల మోహన్ కలపాల ఏసన్న, సత్తుపల్లి నుండి శ్రీను, అశోక్, సూర్య పెల్లి నాగేశ్వరరావు, సూర్య పెల్లి వెంకటరత్నం మాదాసు వెంకన్న, గోవిందా సురేష్, చాట్ల భాస్కర్, కొర్ల కంటి రవి, ఇలారపు మురళి ఆధర్ల అంజన్న, ఆదర్ల ఉపేందర్ రామారావు కోట కోటి, డేవిడ్ గద్దల రమేష్, కత్తుల శ్రీను వినోద్, బుట్టి శ్రీను, అంబేద్కర్ నాగరాజు శేఖర్, వెంకన్న చిలుముల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా అశోక్‌కు ఘన సన్మానం...

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

శ్రీమాతాసేవాసంస్థతెలంగాణవారిఆధ్వర్యంలో,అంతర్జాతీయఉమెన్స్,డేసందర్భంగా,రాష్ట్ర వ్యాప్తంగాసామాజికసేవా,కామ్సర్యక్రమాల్లో భాగంగాసేవచేసేసంఘాలనాయకులనుగుర్తించి, రవీంద్రభారతిహైదరాబాదులోసన్మానంచేయడం జరిగింది. దీంట్లోభాగంగా,జోగులాంబ గద్వాల జిల్లాలో సోషల్ రెస్పాన్సిబిలి టీమ్ పేరుతో విరివిగా సంఘసేవకార్యక్రమాలు నిర్వహిస్తున్న సోషల్ రెస్పాన్సిబిలిటీటీం,తరపున టీం లీడర్అశోక్ ను సంస్థ అధ్యక్షులు కుసుమ కుమారిచేతుల మీదుగాశాలువా,మెమెంటో తో ఘనంగా సన్మానించడంజరిగింది. ఈ,కార్యక్రమంలోఖైరతాబాద్ మాజీ కార్పొరేటర్ జనార్దన్ రెడ్డి కూతురు విజయారెడ్డి,కల్లెంశ్రీనివాస్,రెడ్డితదితరులుపాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నతమైన ఆలోచనలే భవిష్యత్ పునాదులు ట్రైబల్ వెల్ఫేర్ డిడి మణెమ్మ

ప్రజా గొంతుక ప్రతినిధి /దుమ్ముగూడెం:




ప్రతి విద్యార్థి తాను అనుకున్న లక్ష్యసాధన కోసం పట్టుదలతో శ్రమించి చదువులలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ వారి ఉన్నతమైన ఆలోచనలే భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ట్రైబల్ వెల్ఫేర్ డిడి మణెమ్మ అన్నారు. బుధవారం లక్ష్మీనగరం రేగుబల్లి 1 గిరిజన బాలికల పాఠశాలలో కెరీర్ గైడెన్స్ పై రేగుబల్లి 01, గౌరవరం, ముంగువాయి బాడువ, రేగుబల్లి 02, దుమ్ముగూడెం ఎస్టి వసతిగృహానికి చెందిన 8,9,10 తరగతులకు చెందిన 487 మంది విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మణెమ్మ మాట్లాడుతూ.... గిరిజన సంక్షేమ శాఖలో విద్యను అభ్యసిస్తున్న 8 , 9 ,10 తరగతులకు చెందిన విద్యార్థులు భవిష్యత్తులో వారు ఏ రంగంలో స్థిరపడాలనే వారి ఆలోచనలకు పదును పెట్టేందుకు ఐటిడిఎపిఓ బి రాహుల్ ప్రత్యేక చొరవ తీసుకొని కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా వివిధ శాఖలకు చెందిన అధికారులను ప్రత్యేకంగా ఆహ్వానించి వారు భవిష్యత్తులో ఎలా స్థిరపడ్డారో వారి ద్వారా విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తు ఆలోచనలను వారి నుండి అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి తాను అనుకున్న లక్ష్యసాధన కోసం ఒక గోల్ పెట్టుకుని శ్రమించి చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సావిత్రి, ఎస్సై వెంకటప్పయ్య, దుమ్ముగూడెం వైద్యాధికారి పుల్లారెడ్డి తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారలు, ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చౌడాపూర్ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్

ప్రజాగొంతుక,చౌడాపూర్:





చౌడాపూర్ మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ మరియు ఫుట్ ఫెయిర్అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు పలు రకాల తయారుచేసిన ప్రదర్శనాలు వాటి పనితీరును చూసి ఎంఈఓ, ఉపాధ్యాయులు బృందం అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యవతి మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను కనుగొని వాటిని పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనాలు విద్యార్థులకు ఎంతోగానో ఉపయోగపడతాయని అన్నారు ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను, శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందించగలుగుతాయని అన్నారు. సైన్స్ ఫెయిర్ లో భాగంగా విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలను తెలిపే బొమ్మల కొలువు, ఎలక్ట్రానిక్ హోమ్, ఫుడ్ కోర్ట్, రక్త రక్త పరీక్షలు,విద్యార్థులతో పాఠ్యపుస్తకలోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు. భౌతిక రసాయన సాంఖ్యశాస్త్ర జీవశాసస్థలోని విషయాలను అనువర్తనాలను సులువుగా అర్థమయ్యేలా తమ ప్రయోగాలతో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాంచందర్, చౌడాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యవతి, పాఠశాల చైర్మన్ అలవేలు, సైన్స్ టీచర్ శ్రీనివాస్, జి శ్రీనివాస్, ఎండి గౌస్, నదీమ్, సురేష్ కుమార్, పిడి ఇసాక్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది

# కలెక్టరేట్ లో ఉచిత మధ్యాహ్న భోజనాన్ని దివ్యాంగులు ఉపయోగించుకోవాలి..

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం




ఖమ్మం నగరంలోని బుధవారంకలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు కల్పించిన ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు కోసం ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 40 రోజుల క్రితం ప్రజావాణి లో వచ్చిన అభ్యర్థన మేరకు జిల్లా అధికారులతో చర్చించి దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం కల్పించాలని నిర్ణయానికి వచ్చామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చే దివ్యాంగులకు ఇది వారి కలెక్టరేట్ అనే భావన కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.ప్రజలందరికి సేవ చేసేందుకే అధికారులు ఉన్నారని, ముఖ్యంగా సమాజంలో వెనుక బడిన వారికి, దివ్యాంగులకి, బలహీన వర్గాల వారికి సహాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం, వివిధ పనులపై ఎప్పుడు కలెక్టరేట్ కు దివ్యాంగులు వచ్చిన క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.రాబోయే 3 నెలల కాలంలో ప్రతి దివ్యాంగుడికి తప్పనిసరిగా యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని క్యాంటీన్ లో సదరం సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి. కార్డుతో టోకెన్ పొందిన వారికి ఉచితంగా మధ్యాహ్న భోజనం కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నగరానికి కొంత దూరంలో ఉన్న నేపథ్యంలో దివ్యాంగులకు ఇబ్బందులు కలగవద్దని ఈ ఏర్పాటు చేశామని, నాణ్యమైన భోజనాన్ని క్యాంటీన్ ద్వారా అందిస్తున్నామని, ఒక భోజనంపై 80 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.దివ్యాంగులను అతిథులుగా భావించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చిన దివ్యాంగులందరికి ఉచిత భోజనం అందుతుందని, ఎవరిని తిరస్కరించడం ఉండదని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండల కేంద్రంలో గురువారం రోజున పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందుకార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఇఫ్తార్ విందులో చేన్నయ్య, నర్సింలు, సిద్దయా,ఇఫ్తార్ విందులో పాల్గొని,ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహాలు తినిపించి దీక్ష విడిపించారు.సర్వమత సారం ఒక్కటేనని మనుషులు అందరూ సోదర భావంతో ఉండాలన్నారు.ఇఫ్తార్ విందు ఇచ్చిన చెన్నయ్య ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, సిద్దయ్య లని ముస్లిం సోదరులు సాల్వతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముస్లిం,హిందూ సోదరులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన పరిగి ఎమ్మెల్యే







కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ కాంగ్రెస్ సర్కార్ తో పేద ప్రజల సొంతింటి కళ నేరవేరబోతుంది..

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండలంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి బుధవారం రోజున పర్యటించారు.మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం మరికల్ గ్రామంలోని రైతు వేదికలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 10,01,160/- రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...పేదలకు,బడుగు వర్గాల ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని గత ప్రభుత్వం ఒక్కరికి కూడా ఇవ్వకుండా అన్యాయం చేసిందని అన్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు.రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడకుండా రోడ్డు సౌకర్యం కల్పించడంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్లు నిర్మిస్తామని చెప్పారు.ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలను దశలవారీగా చేపడుతున్నట్టు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు.తమ సర్కారు ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించినట్టు తెలిపారు.మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన వివరాలు-చౌడపూర్ మండలం మల్కాపూర్ నుండి కామారం వరకు 1కోటి 25 లక్షల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు.మల్కాపూర్ గ్రామంలో 10లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన,బంగ్రంపల్లి గేట్ నుంచి మల్కాపూర్ 2కోట్ల 25 లక్షల వ్యయంతో బీటీ రోడ్డును నిర్మాణానికి శంకుస్థాపన,బంగ్రంపల్లి గ్రామంలో 5లక్షల వ్యయంతో సీసీ రోడ్డును నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.మరికల్ గ్రామంలో 20లక్షల వ్యయంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన,10లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన,4లక్షల వ్యయంతో ఎస్సి మాల కమిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన,6లక్షల వ్యయంతో యాదవ కమిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన,కిష్టంపల్లి గ్రామంలో 10లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన,కిష్టంపల్లి గ్రామం నుండి కిష్టంపల్లి తండా వరకు 63 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామోహన్ శర్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్,తాసిల్దార్ ప్రభులు,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,నాయకులు నర్సింహా రెడ్డి,దామోదర్ రెడ్డి,చాకల్ పల్లి శేఖర్,నర్సింహా నాయక్, వెంకటయ్య,శివకుమార్,కృష్ణాజి,శ్రీనివాస్ రెడ్డి,అమర్నాథ్ రెడ్డి,గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు సమర్పించాలి....

జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఎస్టీ క్రీడా పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయినపల్లి, మోడల్ స్పోర్ట్స్ పాఠశాల జాతర్ల, కిన్నెరసాని బాలుర పాఠశాల, ఉట్నూరు బాలుర పాఠశాల, కొత్తగూడెం బాలుర పాఠశాల, ఆసిఫాబాద్ బాలికల పాఠశాల, కాచినపల్లి బాలికల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఆగస్టు 31 2025 నాటికి 90 నుంచి 11 సంవత్సరాల లోపు వయసు ఉండాలని, ఎంపిక జిల్లా స్థాయి కమిటీ ద్వారా దేహ దారుఢ్య పరీక్షలనంతరం చేయబడుతుందని అన్నారు ఆసక్తి , అర్హత గల గిరిజన బాలబాలికలు తమ దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కరీంనగర్ కార్యాలయంలో పని వేళలో సమర్పించాలని, ఇతర వివరాలకు 8686451313 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## కనగర్తిలో పేకాట స్థావరం పై పోలీసులు దాడి...

పోత్కపల్లి ఎస్ ఐ,దీకొండ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కనగర్తి గ్రామ శివారు పరిసర ప్రాంతం లో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని సమాచారం పై పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మరియు పోలీసు సిబ్బంది కలిసి రైడ్ చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పేకాట రాయుళ్ల దగ్గర నుండి 4400/- రూపాయలు, 06 మొబైల్ ఫోన్లు మరియు పేక పత్తలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ అన్నారు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు,గ్రామాలలో పేకాట, కోడి పందాలు ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్,బహిరంగ ప్రదేశంలో జూదం,మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ నెంబర్ 8712656514, కు సమాచారం అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని హెచ్చరించారు, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ రైడ్ లో పొత్కపల్లి రత్నాకర్ ఏ ఎస్ ఐ, కిషన్ హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్స్ అశోక్, రమేష్ లు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలి
# పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 05 (ప్రజాగొంతుక): జీహెచ్ఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై చర్చించారు. 'ప్రజాహితం, ట్రాఫిక్ రహిత సమాజం'కోసం మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలనీ కోరారు.



స్థల సేకరణ జరిగి పెండింగ్ లో ఉన్న లింకు రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీసీపీ శ్రీనివాస్ దృష్టికి ఎమ్మెల్యే గాంధీ తెచ్చారు.

1. జె ఎన్ టి యు నుండి ప్రగతి నగర్ వరకు రోడ్డు విస్తరణ ,ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు
2. శ్రీదేవి థియేటర్ నుంచి అమీన్‌పూర్ వరకు రోడ్డు నిర్మాణం పనుల ఆలస్యంపై, మురలీధర్ సొసైటీ రోడ్డు, కొత్త రోడ్ల ప్రతిపాదనలు,అపర్ణ నుంచి గంగారాం వరకు రోడ్డు ఏర్పాటు
3. హెచ్ఎం టి స్వర్ణపురి నుండి పీజేఆర్ ఎన్క్లేవ్ వరకు లింక్ రోడ్డు
4. నల్లగండ్ల నుండి శేరిలింగంపల్లి జోనల్ ఆఫీస్ వరకు కలిపే లింక్ రోడ్డు
5. మియాపూర్ ప్రధాన రహదారి నుండి కల్వరి టెంపుల్ మీదుగా విజ్ఞాన్ స్కూల్ వరకు కలిపే ఫ్లై ఓవర్ లింక్ రోడ్డు పనులు.
6. ముంబాయి జాతీయ రహదారి పై హెూమ్ జ్యూవెల్ నుండి వయా రైల్వే ట్రాక్ మీదుగా జోనల్ కార్యాలయం కు కలిపే ఫ్లై ఓవర్, లింక్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు.
7.హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున హెూమ్స్ లింక్ రోడ్డును ఏర్పాటు చేయాలనీ చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ను ఎమ్మెల్యే గాంధీ కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన సీసీపీ శ్రీనివాస్ వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఉన్నారు.



## ఘనంగా జీఎంఆర్ఎం ట్రస్ట్ చైర్మన్ గండ్ర గౌతంరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 5 :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు మారేపల్లి మోహన్ ఆధ్వర్యంలో గండ్ర గౌతంరెడ్డి బర్త్డే సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ఎంఆర్ఎం ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న గండ్ర గౌతం రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామనీ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, బిఆర్ఎస్ నాయకులు అరికిళ్ల ప్రసాద్, ధైనంపెల్లి సుమన్, మరియు అరికిల్ల దేవయ్య,ఎండి రియాజ్ పాల్గొన్నారు.



## నాలా విస్తరణ పనులను వేగవంతం చేయండి

శేరిలింగంపల్లి ప్రతినిది, మర్చి 05 (ప్రజాగొంతుక): రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నాలాల విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిహెచ్ఎంసీ సీఈ ని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ కోరారు. బుధవారం జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రాజెక్టు సీఈ భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యే కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని రోడ్లు, లింక్ రోడ్ల నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేయాలని, నాలల విస్తరణ పనులకు నిధులు మంజూరు అయ్యేలా చూడలని, గంగారాం చెరువు అలుగు నుండి శంకర్ నగర్ వరకు నాల విస్తరణ పనులు చేపట్టాలని, బక్షి కుంట చెరువు అలుగు నుండి భవాని పురం వరకు నాల పనులు చేపట్టాలని, కాజా గూడ పెద్ద చెరువు నుండి ఎల్లమ్మ చెరువు వరకు, వయా సాయి వైభవ్ కాలనీ నాల విస్తరణ పనులు త్వరితగతిన పూర్తయేలా చర్యలు తీసుకోవాలని, ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రధాన్యతగా తీసుకొని నాల విస్తరణ పనులు చేపట్టాలని కోరారు. రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ విజ్ఞప్తి చేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన సీఈ భాస్కర్ రెడ్డి వెంటనే నాల విస్తరణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు....

కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి..





ప్రజా గొంతుక/ కుత్బుల్లాపూర్/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్ బాబు... కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని క్రాంతి నగర్ కాలనీ చెందిన గంజి ప్రభాకర్ ను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కొలన్ ప్రెసిడెంట్ రాజశేఖరరెడ్డి,వైస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి,మాజీ ఐ ఎన్ టి యు సిరాష్ట్ర కార్యదర్శి శరగడం నర్సింగరావు, 1వ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ రాజాసూర,జాయింట్ సెక్రెటరీ కృష్ణ చైతన్య,జనరల్ సెక్రెటరీ నవీన్ కుమార్,హైకోర్టు అడ్వకేట్ శ్రీపతి కుమార్,మరియు కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముఖ్య నాయకులు నాయకులు కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ గంజి ప్రభాకర్ మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి ఇంత గొప్ప బాధ్యత అప్పజెప్పిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.